# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 10-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 42 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### సాయి సుదర్శన్ విజృంభణ...

ఓపెనర్ సాయి సుదర్శన్ వీరవిహారం చేయడంతో గుజరాత్ టైటాన్స్ భారీ స్కోరు నమోదు చేసింది. రాజస్థాన్ రాయల్స్ తో మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 217 పరుగులు చేసింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన రాజస్థాన్ బౌలింగ్ ఎంచుకుంది. దాంతో గుజరాత్ టైటాన్స్ మొదట బ్యాటింగ్ కు దిగింది.

### గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని
# ముందుకు తీసుకెళతాం





- అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపు
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉండాలి
- బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలి
- తెలంగాణలో బీజేపీని ఖతం చేయడమే లక్ష్యం
- మణిపూర్‌లో అశాంతి, ఢిల్లీలో రైతుల ఆందోళనపై మోద ఎందుకు మౌనం
- గాంధీ పరివార్‌కు, గాడ్సే పరివార్‌కు మధ్య జరుగుతున్న రాజకీయ పోరాటం
-తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## రాహుల్ గాంధీ మాట ఇస్తే అమలు చేసి తీరుతాం...

**అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఏఐసీసీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి బీజేపీని లక్ష్యంగా చేసుకున్నారు. గాడ్సే వారసులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. గాంధీ వారసులకు, గాడ్సే వారసుల మధ్య రాజకీయ పోరాటం కొనసాగుతుందని రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.**



అహ్మదాబాద్,ఏప్రిల్9,(నిజం చెపుతాం) తెలంగాణలో రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా కుల గణనతో సహా పలు హామీలు ఇచ్చారని, ఆయన ఇచ్చిన మాట ప్రకారం వాటిని తమ రాష్ట్రంలో అమలు చేసి చూపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతి ఒడ్డున సమావేశమయ్యామని, గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు.రాహుల్ గాంధీ కులగణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు తెలంగాణలో పాదయాత్ర చేసిన సమయంలో చెప్పారని గుర్తు చేస్తూ, వాటిని అమలు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

### ఇంధన ధరల పెంపు ప్రజల జీవితాన్ని
# అతలాకుతలం చేసింది



- పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు...
- కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం
- పాక్ సహా వివిధ దేశాల కంటే పెట్రోల్ ధరలు మన దేశంలోనే ఎక్కువగా ఉన్నాయన్న కేటీఆర్
- అధిక ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని విమర్శ

### వర్షాలపై తెలంగాణ ప్రజలకు
# వాతావరణ శాఖ అలర్ట్..



హైదరాబాద్,ఏప్రిల్9,(నిజం చెపుతాం) తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈరోజు, రేపు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఖమ్మం, సూర్యపేట, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉండటంతో ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉండటంతో ఈ జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

### యావత్ తెలంగాణ ఇప్పుడు
# కేసీఆర్ వైపు చూస్తోంది

- ఈ నెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు తెలిసిందన్న హరీశ్
- తెలంగాణను కేసీఆర్ నిలబెడితే, రేవంత్ పడగొట్టారని విమర్శలు
- మాజీ మంత్రి హరీశ్ రావు





### మార్క్ శంకర్‌కు కొనసాగుతున్న
# చికిత్స...

- సింగపూర్ లోని ఆసుపత్రిలో మార్క్ శంకర్‌కు చికిత్స
- నిన్న రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్ వెళ్లిన పవన్
- నేరుగా ఆసుపత్రికి చేరుకుని కుమారుడిని చూసిన డిప్యూటీ సీఎం
- అక్కడి వైద్యులు, అధికారులతో మాట్లాడిన జనసేనాని

ఏప్రిల్9,(నిజం చెపుతాం) సింగపూర్‌లోని ఓ పాఠశాలలో జరిగిన అగ్నిప్రమాదంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌కు గాయాలైన విషయం తెలిసిందే. ప్రస్తుతం సింగపూర్ లోని ఆసుపత్రిలో మార్క్ శంకర్ కు చికిత్స కొనసాగుతోంది. నిన్న రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్ వెళ్లిన పవన్ కల్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. తన కుమారుడు మార్క్ శంకర్‌ను చూశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు ఊపిరితిత్తుల్లోకి పొగ చేరడంతో మార్క్ శంకర్ కు అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నారు. పవన్ అక్కడి వైద్యులు, అధికారులతో మాట్లాడారు. మార్క్ కోలుకొంటున్నాడని, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరడం వలన తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందులపై పరీక్షలు చేస్తున్నామని వైద్యులు తెలియజేశారు. భారత కాలమాన ప్రకారం బుధవారం ఉదయం అత్యవసర వార్డు నుంచి మార్క్ ను వేరే గదికి మార్చినట్లు తెలుస్తోంది. మరో మూడు రోజులపాటు వైద్యపరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు తెలియజేశారు.

### హైదరాబాద్, అమరావతి మధ్య
# గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే



- తాజాగా రోడ్డు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్
- ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం

హైదరాబాద్,ఏప్రిల్9,(నిజం చెపుతాం) కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు శుభావార్త చెప్పింది. ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. హైదరాబాద్, అమరావతి మధ్య దీన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా తాజాగా రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీపీఆర్‌లు సిద్ధం చేసి పనులు ప్రారంభించనుంది. అటు, త్వరలోనే అమరావతి రింగ్ రోడ్డు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ ఆర్ఆర్‌కు ఉత్తరభాగం నుంచి హైవే నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.

### డిజిటల్ విధానంలో కార్డుల జారీకి
# ప్రభుత్వం కసరత్తు

- అర్హులైన ప్రతీ ఒక్కరికీ కార్డు ఇస్తామని ప్రభుత్వం
- సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రాతిపదిక కావటంతో పెద్ద సంఖ్యలో లబ్ది దారులు
- అందుతున్న నివేదికల ఆధారంగా కొత్త కార్డులను మంజూరు



హైదరాబాద్,ఏప్రిల్9,(నిజం చెపుతాం) తెలంగాణలో రేషన్ కార్డుల కోసం లబ్ది దారులు వేచి చూస్తున్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ కార్డు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రాతిపదిక కావటంతో పెద్ద సంఖ్యలో లబ్ది దారులు కొత్త కార్డుల కోసం నిరీక్షిస్తున్నారు. డిజిటల్ విధానంలో కార్డుల జారీకి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. అదే సమయంలో కార్డుల్లో మార్పులు చేర్పులకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ సమయంలో కార్డుల జారీ ప్రక్రియ విధానం పైన అధికారులు బిగ్ అప్డేట్ ఇస్తున్నారు. కొత్త కార్డుల జారీ వేళ కీలక అంశాలను వెల్లడించారు.కొత్త రేషన్ కార్డుల జారీ పైన ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభలు, ప్రజావాణి, మీ–సేవ, కుల గణన ఇలా అన్ని సందర్భాల్లో కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వచ్చిన దరఖాస్తులను పౌర సరఫరాల శాఖ అధికారులు ఆన్లైన్ చేశారు. ఆ వివరాలన్నీ తహసీల్దార్ కార్యాలయాలకు చేరుతున్నాయి. వచ్చిన డేటా ఆధారంగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారు. ఆదాయ స్థితిగతులు, గతంలో కార్డు ఉందా.. ప్రత్యేకంగా కార్డు ఆవశ్యకమా తదితర వివరాలు సేకరించి, వారి ఆధార్ కార్డు వివరాలను ప్రత్యేక యాప్లో నమోదు చేస్తున్నారు.

### ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు
# క్యాట్‌లో ఊరట..

- విభజన సమయంలో ఏపీకి కేటాయించిన డీవోపీటీ
- క్యాట్‌ను ఆశ్రయించి పదేళ్లు తెలంగాణలో విధులు నిర్వర్తించిన రొనాల్డ్ రాస్
- మరోసారి క్యాట్‌ను ఆశ్రయించడంతో రొనాల్డ్ రాస్‌కు అనుకూలంగా తీర్పు




**సీనియర్ ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆయన తెలంగాణ రాష్ట్రంలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.విభజన సమయంలో రొనాల్డ్ రాస్‌ను డీవోపీటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించింది. క్యాట్‌ను ఆశ్రయించి దాదాపు పదేళ్ల పాటు తెలంగాణలోనే విధులు నిర్వర్తించారు. అయితే, గత ఏడాది డీవోపీటీ తిరిగి కొంతమంది ఐఏఎస్‌లను ఏపీకి కేటాయించింది. డీవోపీటీ ఆదేశాల మేరకు రొనాల్డ్ రాస్ గత ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేశారు.**

# యావత్ తెలంగాణ ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తోంది: హరీశ్ రావు

ఈ నెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యావత్ తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తోందని అన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు తెలిసిందని స్పష్టం చేశారు. ఆనాడు ఎల్ఆర్ఎస్ ఉచితం అని చెప్పారు... ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారు అని హరీశ్ రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పనితీరు గురించి చెప్పాలంటే మాటలకు ఎక్కువ, చేతలకు తక్కువ అని విమర్శించారు. రైతు బంధు, రుణమాఫీపై ముఖ్యమంత్రి చెప్పేవన్నీ అబద్ధాలేనని ధ్వజమెత్తారు. కేసీఆర్ తెలంగాణను నిలబడితే, రేవంత్ రెడ్డి పడగొట్టారని హరీశ్ రావు పేర్కొన్నారు. జీఎస్టీ వాటా తగ్గిందంటే అందుకు కారణం రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది... రేవంత్ రెడ్డి పాలన అంతా సగం సగం... ఆగం ఆగం అని విమర్శించారు.

# పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు... కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలోనే పెట్రోల్ ధరలు అధికంగా ఉండటం శోచనీయమని అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి కేటీఆర్ లేఖ రాశారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలను తగ్గించకపోవడం విమర్శలకు తావిస్తోందని అన్నారు. కేంద్రం విధిస్తోన్న సెస్సుల కారణంగా రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'మినిమం గవర్నమెంట్, మ్యాగ్జిమమ్ గవర్నెన్స్' అనేది కేవలం నినాదంగా మిగిలిపోయిందని, 'మ్యాగ్జిమమ్ ట్యాక్సేషన్, మినిమమ్ రిలీఫ్' అన్న చందంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన ఎద్దేవా చేశారు. పెట్రోల్ ధరలను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. పన్నుల రూపంలో రాష్ట్రాలకు రావాల్సిన న్యాయమైన వాటాను ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. దేశ ఆర్థికాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అరకొర నిధులతో నెట్టుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. అధిక ఆదాయం సమకూరుస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని ఆరోపించారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం




వలిగొండ ఏప్రిల్ 9 (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిక్క కృష్ణ హాజరై పార్టీ సంస్థాగత బలోపేతం, పార్టీ ఎదుర్కొన్న ఒడిదుడుకులు, మోడీ నేతృత్వంలో వికసిత్ భారత్ గా భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా 10, 11, 12 తేదీలలో పార్టీ నిర్వహించ తలపెట్టిన గావ్ చలో కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో విజయవంతం చేయాలని కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. కరసేవ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బందరు లింగస్వామి, రాచకొండ కృష్ణ, బంధారపు రాములు, పార్టీ కార్యక్రమం కో కన్వీనర్ కందుల తానేష్, బచ్చు శ్రీనివాస్, మంద నరసింహ, బొడిగే ఆనంద్, మండల పదాధికారులు లోడే లింగస్వామి గౌడ్, మారోజు అనిల్ కుమార్, కొత్త రామచందర్, పల్లెర్ల నరసింహ, రంజిత్ రెడ్డి, నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, బుంగమంట్ల మహేష్, జంగయ్య, మీసాల స్వామి, మండలోజు రాజేశ్వర చారి, జనార్దన్ రెడ్డి, బిక్షం, కృష్ణ, యాదయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో తారు రోడ్డు పనులు ప్రారంభం



ఏప్రిల్ 9 నకిరేకల్ ( నిజం చెపుతాం ) తిప్పర్తి మండలం ఆరెగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లమ్మ గూడెం నుండి ఆరెగూడెం మీదుగా మండలాపురం వరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి సందీప్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి( తారు ) రోడ్డు పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొమిరిశెట్టి జగన్ సిద్ధికొండల్ గండు కుటుంబరావు గండు వెంకన్న పూలయ్య కొమిరిశెట్టి సైదులు మాజీ సర్పంచ్ పూజర్ల రాజు దండ సోమయ్య సారంగి సత్యనారాయణ రామచంద్రయ్య గుండు శ్రీను సుందర్ బోర వెంకన్న అంజయ్య కర్ణాకర్ తండు నరేష్ తదితరులు పాల్గొన్నారు

# గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతాం

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అహ్మదాబాద్ సీడబ్ల్యూసీ విస్తృత స్థాయి సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ల గడ్డపైన, సబర్మతీ నది ఒడ్డున రెండు రోజులుగా మనం మేధో మదన (చింతన్ బైఠక్) సదస్సు జరుపుకుంటున్నామన్నారు. అధికారం చేపట్టిన తర్వాత దేశంలో మోడీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతీ ఒడ్డున మనం ఇక్కడ సమావేశమయ్యామన్నారు రేవంత్ గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో మనం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. గాడ్సే ఆలోచన విధానాన్ని దేశంలో వ్యాపింపజేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకునేందుకు గాంధీ కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ మిత్రులు, దేశ నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరూ మోదీకి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. వ్యతిరేకంగా రైతులు 14 నుంచి 15 నెలలు ధర్నాలు చేసినా చర్చలకు రాలేదు. మోడీ మణిపూర్ మంటలు రాజేశారు. దేశ మూల వాసుల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం మోడీ చేశారని విమర్శించారు. రాహుల్ హామీలను నిలబెట్టుకున్నాం మరో వైపు, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు. కుల గణన, రైతు రుణ మాఫీ, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళల సంక్షేమంపై ఆయన వాగ్దానాలు చేశారు. పాదయాత్రలో భాగంగా తెలంగాణకు వచ్చినప్పుడు కుల గణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి రాహుల్ గాంధీ హామీలు ఇచ్చారని రేవంత్ తెలిపారు. రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే 25 లక్షల కుటుంబాలకు రూ 21 వేల కోట్లు రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ తెలిపారు. మేం తెలంగాణలో కుల గణన చేసి చూపించాం. కుల గణనపై రాహుల్ గాంధీ లోక్సభలో మాట్లాడాతారనే భయంతో ఆయనకు లోక్సభలో మోదీ మైక్ ఇవ్వ లేదని రేవంత్ అన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదకొండు సంవత్సరాలు దాటిపోయింది. ఈ లెక్కన 20 కోట్లకు పైగా ఉద్యోగాలు ఇవ్వాలి. మోదీ, అమిత్ షాకు ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయి...ప్రతి ఏటా 2 కోట్ల యువకులకు ఉద్యోగాలు రాలేదు. దేశంలోని మూలమూలన ఉన్న గాంధేయవాదులు మోదీ వ్యతిరేక పోరాటంలో రాహుల్గాంధీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు సీఎం రేవంత్.

**గాంధీ వారసులు... గాడ్సే వారసులను ఓడించాలి...**

గాంధీ ఆలోచనధారతో ఉన్న మనమంతా గాడ్సే వారసులను, మోదీని ఓడించాలి. రైతులు, యువత, మహిళల కోసం సీడబ్ల్యూసీలో సాగిన చర్చలపై ఆశతో నేను ఇక్కడి నుంచి వెనక్కు వెళుతున్నా తెలంగాణలో మేం బీజేపీకి అవకాశం ఇవ్వం గుజరాత్ గడ్డపై నుంచి నేను చెబుతున్నా మేం నిజాం ప్రభుత్వం కింద ఉన్నప్పుడు జవహర్లాల్ నెహ్రూ నాయకత్వంలో వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో మాకు స్వాతంత్ర్యం వచ్చింది. అందుకే గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో మా తెలంగాణ ప్రజలకు సంబంధం ఉందని సీఎం రేవంత్ చెప్పారు. మాకు స్వాతంత్ర్యం ప్రసాదించిన వల్లభాయ్ పటేల్ తో మాకు హృదయపూర్వకమైన బంధం ఉంది. మాకు స్వాతంత్ర్యం వల్లభాయ్ పటేల్ ఇచ్చారు. తెలంగాణను మాకు సోనియా గాంధీ అందించింది. వల్లభాయ్ పటేల్ భూమి నుంచి నేను ఒక్కటే చెబుతున్నా సోనియా గాంధీ నాయకత్వంలో మేం బీజేపీని తెలంగాణాలో అడుగుపెట్టనివ్వం. బీజేపీని అడ్డుకుంటాం. వారిని ఎవరూ క్షమించరు అని రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గాంధీ మీద బ్రిటీష్ వాళ్లు ఎప్పుడూ లాఠీ ప్రయోగం చేయలేదు గాంధీజీ బ్రిటీష్ పాలనకు మతిరేకంగా దండి సత్యాగ్రహంతో పాటు 30. ఏళ్ల పాటు అనేక పోరాటాలు చేశారు. కానీ, బ్రిటిష్ వాళ్లు ఎప్పుడూ గాంధీజీ మీద లాఠీ ప్రయోగం చేయలేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నెలల్లోనే గాడ్సే వారసులు గాంధీజీపై తుటా పేల్చి ఆయనను హత్య చేశారు. బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులు. బ్రిటిషర్లను దేశం నుంచి తరిమికొట్టినట్ల రాహుల్ గాంధీ. నాయకత్వంలో మనమంతా బీజేపీని దేశం నుంచి తరిమికొట్టాలి అని కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్ పిలుపునిచచారు. మోదీకి వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలి. తెలంగాణలో బీజేపీని అడ్డుకునేందుకు, ఓడించేదుకు మేం ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాన్ని తీసుకొని వెళుతున్నాం. రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులు ఇక్కడి నుంచి తీసుకొని వెళ్లాలని నా విజ్ఞప్తి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇది ఇలావుండగా, బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపినా ఆ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శించారు. తెలంగాణలో కులగణన విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుందని రాహుల్ కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపిందన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తామన్నారు. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారని తెలిపారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదని, వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరమని రాహుల్ చెప్పుకొచ్చారు.

# డిండి ఎత్తిపోతల పథకనికి మహర్దశ...

**- 1800 కోట్ల ప్రభుత్వ పరిపాలన అనుమతులు**
**- నాగర్ కర్నూల్ జిల్లా ఎదుల నుండి నల్లగొండ జిల్లా డిండి లింక్ ప్రాజెక్ట్ వరకు అనుమతి**
**- రూ: 1800 కోట్ల రూపాయల వ్యయంతో ఏదుల నుండి డిండి లింక్ ప్రాజెక్టు పనులుపరిపాలన అనుమతులు జారీ చేసిన ప్రభుత్వం**
**- దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లోని 3 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు**
**- ప్రాజెక్టులపై పట్టు వీడని విక్రమార్కుడి లాగా దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్**

డిండి ఏప్రిల్09- నిజంచెపుతాం:దేవరకొండ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి రెవెన్యూ శాఖ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి మంగళవారము రోజు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే గారి అధికారిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకంలో బాగంగా ఎదుల రిజర్వాయర్ నుండి సింగరాజు పల్లి,గొట్టిముక్కల, కిష్టంపల్లి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కట్టిన ఏదుల రిజర్వాయర్ నుండి డిండి ఎత్తిపోతల పథకానికి నీళ్లను తరలించేటందుకు ప్రతిపాదించిన ఎదుల ఉల్పర లింకు పనులకు రాష్ట్ర ప్రభుత్వం 1800:62 కోట్ల అంచనాలతో ప్రభుత్వం పరిపాలన అనుమతులు జారీ చేసిందని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు అన్నారు. ఎంతో కాలంగా ఎదురు చేస్తున్న డిండి ఎత్తిపోతల పథకానికి ఇరిగేషన్ సిఏడి ప్రాజెక్ట్-%అ% డిపార్ట్మెంట్ జి. ఓ . ఆర్.టి. నం, 11- తేదీ, 22-01- 2025 నాడు పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రాజెక్టు ఉల్పర విలేజ్ ఇంక్లూడింగ్ కన్స్ట్రక్షన్ ఆఫ్ సీఎం అండ్ సిడి వర్క్స్ ఇన్ నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల అనుసంధానంలో ప్రభుత్వం 1800:62 కోట్ల రూపాయలను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ గారు ఉత్తర్వులు జారీ చేశారని ఎమ్మెల్యే గారు తెలిపారుడిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏదుల రిజర్వాయర్ నుండి సింగరాజు పల్లి, గొట్టిముక్కుల, కిష్టంపల్లి, ద్వారా శివన్న గూడెం రిజర్వాయర్ లోనికి నీటిని తరలించాలని మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఏదుల నుండి 2.52 కిలోమీటర్ల ఓపెన్ కాలువతో పాటు 16 కిలోమీటర్ల సొరంగం ఆ తర్వాత మరో 3.05 కిలోమీటర్లు కాల్వ నిర్మించి దుందుభి (డిండి) నదిలోకి నీళ్లను మళ్లిస్తారని నీటిని మళ్లించేందుకు పోతిరెడ్డిపల్లి వద్ద రబ్బర్ డ్యామును నిర్మించినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు అంతే కాకుండా ఎంతో కాలంగా దేవరకొండ మునుగోడు నియోజకవర్గాల ప్రజలు ఎదురుచూస్తున్న చిరకాల స్వప్నమైన ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం ద్వారా నీటిని మళ్లించే ప్రక్రియలో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి తట్టెడు మట్టిని కూడా ఎత్తలేదని ఎమ్మెల్యే గారు అన్నారు. 2014- 23 వరకు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కేసీఆర్ దేవరకొండకు వచ్చిన సందర్భంగా కుర్చీ చేసుకొని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అసత్య మాటలు పలికి నల్గొండ జిల్లా ప్రజలను నట్టేట ముంచాడని ఎమ్మెల్యే గారు అన్నారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరకాల స్వప్నమైన ఎస్ఎల్బీసీ మార్గం ద్వారా నీటిని తీసుకువచ్చి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గానికి శాశ్వత పరిష్కారం సాగునీరు త్రాగునీరు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా మంత్రులు ఇరిగేషన్ శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, సహచర ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, జైవీర్ రెడ్డి గారు, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి గారి సహకారంతో జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృత నిశ్చయంతో ఉన్నారని ఎమ్మెల్యే గారు తెలిపారు. పట్టు వీడని విక్రమార్కు లాగా ప్రాజెక్టులపై పోరాటంలి:- దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆలోచనలు జిల్లా మంత్రులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు,జానారెడ్డి గారితో కలిసి ముఖ్యమంత్రిని కలిసి







దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడంతో ఏదుల నుండి డిండి రిజర్వాయర్కు నీటిని తరలించే విషయమై గత క్యాబినెట్ మీటింగ్ లో చర్చించి ఆమోదం తెలిపారు అని అన్నారు. పోరాట ఫలితమే నేడు ఏదుల నుండి డిండి రిజర్వాయర్ నీటిని తరలించే విధంగా ప్రతిపాదనలు రావడం జరిగిందని అన్నారు. ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన రైతులను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి ఆదుకుంటాం. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్,స్పెషల్ కలెక్టర్ నటరాజన్,ఇరిగేషన్ సి.ఈ. అజయ్ కుమార్,దేవరకొండ ఆర్.డి. ఓ రమణా రెడ్డి, కల్వకుర్తి ఆర్.డి. ఓ శ్రీను, చండూరు ఆర్.డి. ఓ శ్రీదేవి, రెవెన్యూ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

యాదగిరిగుట్ట,ఏప్రిల్9(నిజంచెపుతాం) భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని, బుధవారం యాదగిరిగుట్ట మండల స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం మండల పార్టీ అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవల జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. 1980లో ఏప్రిల్ 6న స్థాపించిన పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ 1984లో రెండు స్థానాల్లో గెలిచినా నుండి ఇప్పుడు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం పాలించే విధంగా అంచెలంచెలుగా ఎదిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ తెలంగాణలో అధికారం చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ గంధమల్ల మహేష్ గౌడ్, కో కన్వీనర్ ఏలూరి సత్యనారాయణ,మాజీ మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యనారాయణ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బురి వీరస్వామి, వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ లక్ష్మయ్య,నారాయణ, లక్ష్మీనారాయణ, కాదురి ప్రమోద్,స్వామి, రాజు, బాలాచారి,మల్లన్న, నర్సయ్య పాల్గొన్నారు.






# నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ నాగరాజు కు డాక్టరేట్



రామన్నపేట ఏప్రిల్ 9 (నిజం చెపుతాం)హిందీ దళిత్ కహానియో మే ఛత్రిత్ దళిత్ జీవన్ కా యతార్థ్ (1980 – 2010 )కే సందర్భ్ మే అను అంశం పై హిందీ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ మాయాదేవి వాగ్మారే మార్గదర్శకంలో పరిశోధన పూర్తి చేసినందుకు నాగార్జున స్కూల్ కరెస్పాండెంట్ నకిరేకంటి నాగరాజు కు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. వ్యవసాయ ఆధారిత కుటుంబనేపథ్యంలో నాన్నకు చేదోడుగా ఉంటూ స్థానికంగా పాఠశాల విద్యాభ్యాసం మొదలుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువులపై ఆసక్తితో పీజీ కాలేజ్ సికింద్రాబాద్ ఓయూలో ఎం.ఏ హిందీ పూర్తి చేసి పిహెచ్.డి లో సీట్ పొందడం జరిగింది. యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా సామాజిక న్యాయ పోరాట ఉద్యమాల్లో, మలిదశ తెలంగాణ సాధన ఉద్యమం వంటి సుదీర్ఘ పోరాటాల్లో చురుకైన భాగస్వామిగా విద్యార్థి రాజకీయాల్లో ముందుంటూనే పరిశోధన కొనసాగించారన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, మిత్రుల సహకారంతో ఊరికి దూరంగా ఉంటూ కష్ట నష్టాలకు నిరుత్సాహ పడకుండా, ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పట్టుదలతో శ్రమించి పిహెచ్.డి పూర్తి చేశానన్నారు.స్థానికంగా చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి గాను నాగార్జున స్కూల్ స్థాపించడం జరిగిందన్నారు. పిహెచ్.డి పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నాగరాజు డాక్టరేట్ పొందిన సందర్భంగా కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, మిత్రులు హర్షం వ్యక్తంచేశారు.

# ఘనంగా ఎన్.ఎస్.యు.ఐ 55వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



ఆలేరు ఏప్రిల్ 9 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనం వద్ద ఎన్.ఎస్.యు.ఐ 55వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఆలేరు మండల ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు గంధమల్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.యు.ఐ జెండాను ఎగరవేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి నాయకుల పక్షాన వారి సమస్యల కోసం పోరాడుతూ ఎల్లవేళలా వారి కోసం ముందుండి అండగా ఉంటున్న ఎన్.ఎస్.యు.ఐ నాయకులకు కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.ఎజాస్,ఆలేరు నియోజకవర్గ ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు గడ్డమీది నిఖిల్ గౌడ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్,ఆలేరు మున్సిపల్ 7వ వార్డ్ సభ్యులు కాసుల భాస్కర్,కూరెళ్ళ ఉదయ్ గౌడ్,జావిద్,కంది మధు,వల్దేశి మహేష్,సంతోష్,కంసాని మహేష్,విద్యార్థులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కోనసాగుతున్న రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ప్రక్రియ...

**- రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకోవాలి - ఎంపిడిఓ వెంకన్న**





డిండి ఏప్రిల్ 09, నిజం చెపుతాం:తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ప్రక్రియ మండలంలో ముమ్మరంగా కొనసాగుతుందని డిండి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకన్న తెలిపారు మండల పరిషత్ కార్యాలయంలో ఇప్పటికే దరఖాస్తు చేసుకునే వారికోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు, యువత కు సందేహాలను నివృతి చేసి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు మండలంలో దరఖాస్తు చేసుకున్న వారు నేటికీ 559 దరఖాస్తులు కార్యాలయంలో అందజేశారని వారి దరఖాస్తులు కేటగిరి వారిగా నేటికీ యస్. సి (162) యస్.టి (149) బి.సి (210) ఈ బి.సి(8), మైనారిటీ (30) ఇట్టి రోజు వారి వివరాలు ఇండెంట్ లో పొందుపరుస్తు ప్రతిరోజు స్వీకరించినటువంటి దరఖాస్తు వివరాలు జిల్లా కేంద్రమునకు తెలియపరుస్తూనట్లు తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలని మండలంలోని నిరుద్యోగులు యువతీ యువకులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శివానందం, జూనియర్ అసిస్టెంట్లు నవీన్ కుమార్, వివేక్ కుమార్, అజయ్, శివాజీ, కార్యాలయ సిబ్బంది దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి ,ఏప్రిల్09(నిజం చెపుతాం):మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో తాత్కాలిక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేటర్ బానోత్ మహేందర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలు, పెద్దలు ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు ఉంటే సరి చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశం వారం రోజులు మాత్రమే ఉంటుందని అన్నారు.

# ఘనంగా ఎన్ ఎస్ యూ ఐ 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 9(నిజం చెపుతాం)నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్ ఎస్ యూ ఐ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ గారి ఆధ్వర్యంలో 55 వ ఎన్ ఎస్ యూ ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు జయ్యారపు అఖిల్ గ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్దులకు మరియు రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్, నల్లబెల్లి అధ్యక్షులు మంద శివ , బిట్స్ కళాశాల అధ్యక్షులు ఇమ్మడి రంజిత్ కుమార్, బిట్టు , వెంకటేష్ ,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి, ఏప్రిల్ 9(నిజం చెపుతాం) : చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుర్కపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి కోరారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలం దృశ్య ప్రయాణికులకు, ప్రజలకు అవసర నిమిత్తం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శైలజ, కారోబార్ బోరెడ్డి యాదిరెడ్డి, పలుగుల రమేష్ ,వాటర్ మెన్ ఆంజనేయులు, గ్రామపంచాయతీ కార్మికులు, పాల్గొన్నారు.

# అనుమానంతో భార్యను కత్తితో నరికి చంపిన భర్త





అడవిదేవులపల్లి: ఏప్రిల్ 09 (నిజం న్యూస్)భార్యని గొడ్డలితో నరికి చంపిన భర్త ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పూజల బాల సైదులు 35 సంవత్సరాలు తండ్రిగురుమూర్తి అనే వ్యక్తి భార్య పూజల నర్స కుమారి 30 సంవత్సరాలు అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానంతో మంగళవారం రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో నర్స కుమారి నిద్రిస్తుండగా కత్తితో దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.మృతురాలి తండ్రి గువ్వల శివయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిందితుడు అదుపులో ఉన్నట్లు ఎస్ఐ శేఖర్ తెలిపారు.

# ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు...



**- అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. అధికారులను ఆదేశించారు.బుదవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు.ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 712మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు. 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 521 మంది పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసేవారికి అన్ని వసతులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి జి. పాణిని, డిఎం అండ్ హెచ్ ఓ గోపాలరావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్, పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన కంకరబోర్డ్ ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడాలి.!

**- డి ఎస్ ఎఫ్ ఐబిఎల్ ఓ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట స్థలాన్ని పరిశీలించి నిరసన తెలిపారు.**

**- డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్ - ఎల్ ఎస్ ఓ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9,( నిజం న్యూస్).తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి ఆ భూమిని సర్వే చేసి, భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని, చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నడిబొడ్డున కబ్జాకు గురైన కంకరబోర్డ్ ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడాలని బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డి ఎస్ ఎఫ్ ఐబిఎల్ ఎస్ ఓ, సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల స్థలాన్ని పరిశీలించి పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు శివవర్మలుమాట్లాడుతూ.జిల్లా కేంద్రంలో నడిబొడ్డున ఉన్న కంకర బోర్డు పాఠశాల స్థలం 4 ఎకరాల 3 గుంటల స్థలం ఉంటే నేడు కేవలం 2 ఎకరాలకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వభూమినిపరిరక్షించాల్సిన ప్రభుత్వాధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, పాఠశాల స్థలం కబ్జాకు గురవుతుంటే కనీసం ఎందుకు పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. గతంలో అనేకసార్లు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కి, మున్సిపాలిటీ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన, ఆందోళనలు చేసిన ఫలితం లేకుండా పోయిందని దిగ్భ్రాంతి చెందారు. రోజురోజుకీ పాఠశాల భూమి మాయమైపోతుందని దీనిని ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పాఠశాలకు ప్రహరీ లేక పరీక్ష కేంద్రాన్ని తొలగించారు అని, దీని ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పాఠశాల చుట్టూ వాహనాల రాకపోకలు సాగిస్తుండటంతో, రహదారులు బంద్ చేసిన, బోర్డులు పెట్టిన,పైపులు పెట్టిన అయిన కూడా వగదారులు నిత్యం రాకపోకలు చేస్తుండటంతో విద్యార్థులు సౌండ్ పొల్యూషన్ తో ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు.తక్షణమే ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు స్పందించి భూమిని కాపాడాలని, పాఠశాల చుట్టు ప్రహరీ గోడ ఏర్పాట్లు చేయాలని లేనియెడల భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం, డి ఎస్ ఎఫ్ ఐబిఎల్ ఎస్ ఓ, ఇతర విద్యార్థి సంఘాలను కలుపుకొని, విద్యార్థులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ, ఎల్ ఎస్ ఓ జిల్లా నేతలు ప్రవీణ్, జవహర్ లాల్,రమేష్, నరేష్,చంటి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దు...



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9,( నిజం న్యూస్)వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు. నేడు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదూరు మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే నష్టపోయిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అకాలవర్షంతో వరి, మామిడి తోట, మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని, తక్షణమే నష్టం అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు కష్టపడి పండించిన వరి,పంటలు చేతికందే. సమయంలో ప్రకృతి వైపరీత్యంతో అపార నష్టం జరిగిందని, అన్నారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.పదేళ్ళు అధికారంలో ఉన్న వారు నష్టపోయిన రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, ప్రస్తుతం తాము రైతులు నష్టపోకుండా కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యకర్తల తో జూమ్ మీటింగ్ నిర్వహించిన జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్ 9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ములుగు జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడిల్ హెల్త్ ప్రొవైడర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలతో, వడదెబ్బ మరియు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పథక ప్రాంతాలను గుర్తించడము మరియు అక్కడ పనిచేసే కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం, పంపిణీ చేయడం మీద రోజువారి నివేదికను జిల్లా కార్యాలయానికి పంపాలని, లేనియెడల అలసత్వం వహిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రాంతాలే కాకుండా మిర్చి తోటలలో, వ్యవసాయ పనులలో, ఇసుక క్వారీలలో పనిచేసే కూలీలకు, ఓఆర్ఎస్ పాకెట్లను పంచడంతోపాటు ఎండ తీవ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని వివరించారు. దానితోపాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల మీద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్షను నిర్వహించి, తక్కువ పని సామర్థ్యం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులను, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ లను మరియు ఆరోగ్య కార్యకర్తలను హెచ్చరించారు. పనితీరును మెరుగుపరుచుకోవాలని లక్ష్యాలను సాధించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. పవన్ కుమార్ డాక్టర్. చంద్రకాంత్ డాక్టర్ .రణధీర్, డెమో .సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ఎస్ ఓ స్వరూప రాణి, మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు డిడిఎం ప్రవీణ్ మొదలవారు పాల్గొన్నారు.

# గోత్తి కోయ గ్రామాలను సందర్శించిన చీఫ్ ఇంజనీర్..



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాల అనుసారము తేదీ 09 –04–2025 రోజున కే సురేష్ చీఫ్ ఇంజనీర్ హైదారాబాద్ కె మల్లేశం పర్యవేక్షక ఇంజనీరు హనుమకొండ మరియు ఎమ్ వెంకటసతీష్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏటూరునాగారము మరియు సంబంధిత ఏఈలు ఏటూరునాగారము మండలం లో గల గుత్తి కోయ గ్రామలు అయినటువంటి గంటలకుంట మరియు గుండెగవాయి గ్రామాలను సందర్శించడం జరిగినది. వారి యొక్క త్రాగునీటి వనరులను పరిశీలించినారు మరియు ప్రజల యొక్క వినతులను ఆలకించి మంత్రి కి విన్నవించగలమని హామీ ఇచ్చినారు.

# మోసం అంటే హరిప్రియ హరిప్రియ అంటే మోసం...

**- ఈ ప్రాంతంలో మోసం అనే పదం మీతోనే పుట్టింది హరిప్రియ...**
**- మోసం అనే పదం ఇతరులకు ఆపాదించడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం..**
**- మీ అవినీతి పరిపాలన చూడలేకనే ప్రజల మిమ్మల్ని ఇంటికి పంపేశారు..**
**- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారిని విమర్శించే స్థాయి నీకు లేదు.. సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9,( నిజం న్యూస్) మహబూబాద్ జిల్లా, బయ్యారం మండల పరిధిలోని నామాలపాడు గ్రామంలో ఇల్లందు మాజీ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అలాగే ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పై అవగాహన రాహిత్యంతో నోటికి ఇష్టం వచ్చినట్లు అవాక్కులు చవాకులు పేలడం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామని సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు. నామలపాడు లో పైలెట్ ప్రాజెక్టు కింద సుమారు 70 ఇల్లు ప్రకటిస్తే, అందులో కేవలం రెండే నిరుపేదలకు ఇచ్చారని అసత్య ఆరోపణ చేయడం వారి రాజకీయ ఉనికిని చాటుకోడం తప్ప మరి ఏం లేదన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం వారి పరిపాలనలో బయ్యారం మండలాన్ని ఎంత అభివృద్ధి చేశారు..? బయ్యారం మండలంలోని నిరుపేద ప్రజలకు ఎన్ని ఇల్లులు మంజూరు చేశారని ప్రశ్నించారు. అంతేకాదు ఎంతమందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు పరిచారు వారు ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని వారు మండిపడ్డారు. గత మీ పరిపాలన కాలంలో బయ్యారం మండల ప్రజలు అనేక అవస్థలకు అన్యాయాలకు గురై మిమ్మల్ని చిత్తుచిత్తుగా ఓడించి ఇంటికి పంపించిన విషయం మర్చిపోవద్దని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో మోసం అనే పదం మీతోనే పుట్టిందని, హరిప్రియ అంటే మోసం.... మోసం అంటే హరిప్రియ అని విమర్శించారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ని విమర్శించే స్థాయి మీకు లేదని మీరు కనీసం వచ్చే ఎన్నికల్లో వార్డు మెంబర్ గా కూడా గెలవలేరని వారన్నారు. మీ రాజకీయ ఉనికి కోసం సామాజిక మాధ్యమాల్లో ఒకటి రెండు అసత్య ప్రచారాలను చేస్తే ప్రజలు ఎవరు దాన్ని నమ్మరని త్వరలోనే మీకు సరైన గుణపాఠం చెప్తారని వారు తెలియజేశారు.ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చులు ఎందుకు పెడుతున్నారు. గిరిజన ప్రాంతాలను విచ్ఛిన్నం చేయడం ఎంతవరకు సమంజసం..కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు సురేష్..బయ్యారం మండలంలో ఎక్కువ శాతం గిరిజన గ్రామాలు ఉన్నాయి ఈ ప్రశాంతమైన గిరిజన గ్రామాల్లో అనవసరమైన చర్చలు పెట్టి ప్రజలను అయోమయ పరిస్థితిలో నెట్టడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు. మీ గత పరిపాలనలో ఇల్లందు నియోజకవర్గంలో కానీ బయ్యారం మండలంలో గాని ఎన్ని ఇల్లులు మంజూరు చేశారు చెప్పాలని వారన్నారు. అప్పుల కుప్పగా చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని వారన్నారు. ఇలాంటి అసత్య ఆరోపణలు ప్రజలు నమ్మరని త్వరలోనే మీకు సరైన గుణపాఠం చెప్తారని వారు పేర్కొన్నారు. మీ పరిపాలన కాలంలో నామాలపాడు ఎన్నిసార్లు వచ్చారు..ఇక్కడ ప్రజలకు ఏమి అభివృద్ధి చేశారు..భూక్య ప్రవీణ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి.నామాలపాడు గ్రామాన్ని పర్యటించిన హరిప్రియ నాయక్ పై కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్పందిస్తూ, గత ఐదేళ్ల మీ పరిపాలనలో నామలపాడు గ్రామానికి ఎన్నిసార్లు వచ్చారు వారికి ఎంత అభివృద్ధి చేశారో ఒకసారి ఆలోచించాల్సిన అవసరం వారన్నారు. మీ పరిపాలన చూసి ప్రజలు అసహ్యించుకొని 2018 ఎన్నికల్లో మీకు గోర ఓటమిని రుచి చూపించారని వారు పేర్కొన్నారు. మీకు ఎలాంటి సందేహాలు అనుమానాలు ఉన్న వచ్చే పదో తారీకు ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా మీరు పాల్గొని ముఖాముఖి చర్చకు సిద్ధం కండి అప్పుడు ఎవరు ఎంత అభివృద్ధి చేశారో ప్రజలకు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది అని వారు పేర్కొన్నారు. హరిప్రియ అలియాస్ రాంబాయమ్మ హద్దులు సరిహద్దులు తెలియని నువ్వు కూడా రాజకీయం చేయడం విడ్డూరం.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల మసలయ్య..ప్రశాంతంగా ఉన్న బయ్యారం మండలంలో చిచ్చులు పెట్టి అయ్యే పని కూడా కానీయకుండా చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. హరిప్రియ అలియాస్ రాంబాయమ్మ చేస్తున్న అసత్య ప్రచారాన్ని బయ్యారం మండల ప్రజలందరూ గమనించి వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.బయ్యారం మండలంలో వారికి హద్దులు సరిహద్దులు తెలియకుండానే గత ఐదేళ్లు ఎలా పరిపాలన చేశారనేది అర్థం కాని విషయం అని వారన్నారు. 2014 ఎన్నికల్లో గెలిచిన హరిప్రియ పనితీరు చూసి 2018లో చిత్తుచిత్తుగా ఓడించారని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి సీతారాం రెడ్డి, రాసమళ్ళ నాగేశ్వర రావు, తమ్మిశెట్టి వెంకటపతి,పుల్లూరి బాలరాజు, చల్లా సురేష్, , ధార రఘుపతి, గ్రామ దొర వర్ర కృష్ణ, వర్ర లక్ష్మయ్య, జంపన్న, సూరపాక వెంకన్న, కుర్సం సర్వేష్ బాబు, గొగ్గల శేషగిరి, బచ్చల జితేందర్, నామాలపాడు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలులు , భారీవర్షాల ప్రభావంతో విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలి....

**- జిల్లా విద్యుత్ సూపెరింటెండింగ్ ఇంజనీర్, జె. నరేష్.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9, (నిజం న్యూస్)ఈదురు గాలులు, వర్షాల ప్రభావంతో విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్, జె. నరేష్ తెలిపారుఈ క్రింది సూచనలు తప్పకుండ పాటించాలని విజ్ఞప్తి చేశారు.వర్షాలు కురుస్తున్నప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాల స్టేవైరు/సపోర్టు వైరును మరియు స్తంభాలను , తడిచిన విద్యుత్ ఉపకరణాలను తాకరాదు.తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు. గమనించిన వెంటనే సంభందిత విద్యుత్ సిబ్బందికి తెలియచేయగలరు.ఐట్లలు ఆరవేసే జి.ఐ దండెము వైర్ల పై నుండి విద్యుత్ వైర్లు వెల్లడం వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలి . అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. . ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు, ఫుట్ వాల్వ్ లు అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు. రైతులు, వినియోగదారులు స్వయంగా తమ సొంత కరెంట్ పనులను చేసుకోకూడదని అర్హత కలిగిన ఎలెక్ట్రీషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. పశువుల యజమానులు పశువులను మేతకు తీసుకువెళ్లినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్తంభాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు . ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి . నాణ్యమైన ప్లగ్గులు, సెల్ ఫోన్ చార్జర్లనుఉ పయోగించండి.ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనధికారంగా ప్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం , కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం.మోటారు రిపేరు అర్హత కలిగిన ఎలెక్ట్రీషియన్ తో రిపేర్లు చేయించండి.వ్యవసాయ మోటార్లకు గృహాలలో అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించండి.సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు . నాణ్యమైన విద్యుత్ పరికరాలు (ఐఎస్ఐ ) మార్క్ గలవి వాడగలరని కోరుచున్నాము . గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ , సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్ గార్లను సంప్రదించి వారి సేవలను పొందండి. విద్యుత్ అంతరాయానికి సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వాటి పరిష్కారం కోసం విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగుపై అవగాహన కార్యక్రమం

**- ముత్యాలరావు, పట్టు పరిశ్రమ శాఖ ఉపసంచాలకులు.**
**జినుగు మరియన్న, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్.09, (నిజం న్యూస్).మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు అవగాహనలో భాగంగా బుధవారం కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, తొర్రూరు, దోర్నకల్, తదితర మండలాల్లో మల్బరీ సాగు పై పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు ముత్యాల రావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన వన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ, ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటల కు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేయాలని రైతులందరితో అన్నారు. మల్బరీ సాగు చేస్తూ రైతులకు 2 ఎకరాలకు 3 లక్షల రూపాయల నికర ఆదాయం పొందుతున్నారన్నారు. మల్బరీ సాగు కు మొక్కల పై, పట్టు పురుగుల పెంపకం షెడ్ నిర్మాణం కు, స్టాండులు, మెటీరియల్ మొదలైన వాటికి 4 లక్షల వరకు రాయితీ ప్రభుత్వం కల్పిస్తుంది అని తెలిపినారు. మొక్క నాటిన నుండి పట్టు గూళ్ళ మార్కెటింగ్ వరకు రైతు లు పాటించవలసిన మంచి మేలైన యాజమాన్య పద్ధతులు ను రైతులకు తెలిపినారు. రైతులు బోర్లు, బావుల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, ఆకు కూరలు, పుదీనా,పూలు, సుగంధ ద్రవ్యాలు, మల్బరీ, మునగ, వెదురు, ఔషధ పంటలు, తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయాన్ని పొందాలని తెలిపినారు. ఈ సందర్భంగా మల్బరీ విజయ గాథల కరపత్రాలను ఈకార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, ఖమ్మం మహబూబాద్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సురేష్, బి.వెంకన్న, రాజయ్య %ద% పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వ్యవసాయ భూమికి వెళ్లకుండా కంచె అడ్డు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 9: భూపాలపల్లి మండలం, పెద్దాపూర్ గ్రామానికి చెందిన సుధాకర్ రావు కు చెందిన వ్యవసాయ భూమిలోకి వెళ్ళకుండా దారిని కబ్జా చేసి కంచె వేసిన ఓ వ్యక్తి. పెద్దాపూర్ గ్రామ శివారులోని 40,65,67 గల సర్వే నంబర్ లో ఉన్న 6 ఎకరాల వ్యవసాయ భూమి కి వెళ్ళే రహదారి కబ్జా.వ్యవసాయ భూమికి వెళ్లే దారిని కబ్జా చేసి కంచె వేయడంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి, వ్యవసాయానికి దారి ఇప్పించి తనకు న్యాయం చేయాలని వినతి.




# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది...

**- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి**

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 09 నిజం చెబుతాం గూడూరు మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందని నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన పంటలను ఎమ్మెల్యే మురళి నాయక్ దృష్టికి తీసుకువెళ్లి నష్ట పరిహారం అందేలా కృషి చేస్తానన్నారు అదేవిధంగా మండలంలో నష్టపోయిన రైతుల పంటలను వ్యవసాయ శాఖ అధికారులతో బుధవారం విజిట్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతుకు నష్టపరిహారం తప్పకుండా అందుతుందని అదేవిధంగా ఆరబోసిన మొక్కజొన్నలు తడుచుకోవడం జరిగిందన్నారు.



తడిసిన మొక్కజొన్నలను కూడా ఆరబెట్టి మార్కెట్కు తీసుకువస్తే మద్దతు ధర కల్పించేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు

# భూపాలపల్లిలో ఈ నెల26న మెగా జాబ్ మేళా

**- నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్ మేళా:ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

**- పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో ఏప్రిల్ 26న మెగా జాబ్ మేళా.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 09: భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీడియా సమావేశం లో, స్థానిక ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, జాబ్ మేళా నిర్వహించే టాస్క్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఈ నెల ఏప్రిల్ 26 న నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో టాస్క్ కంపెనీ నిర్వహిస్తున్న జాబ్ మేళా లో ప్రముఖ కంపెనీలు పాల్గొంటు న్నట్లు తెలిపారు. 700 కంపెనీలు పాల్గొంటున్న ఈ జాబ్ మేళా లో 10 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈ జాబ్ మేళా కార్యక్రమంపై గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 26 వ తేదీన జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే జాబ్ మేళా కు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరవుతారని తెల్పారు. క్యూ ఆర్ కోడ్ లో దరఖాస్తు ఉంటుందని విద్యార్హతలు ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు 26వ తేదీన నిర్భహించే జాబ్ మేళా స్టాళ్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు.10 వతరగతి నుండి డిగ్రీలు, పిజీలు ఇతర పై చదువులు చదువుకున్న నిరుద్యోగ యువత కు గొప్ప అవకాశమని అన్నారు. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో అవగాహన కల్పించాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి



సూచించారు. మందులు, ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమపై గ్రామ స్థాయిలో అధికారులు నిరుద్యోగ యువతను గుర్తించి వారి పూర్తి బయో డేటా నివేదిక తయారు చేయాలని తెలిపారు. అట్టి జాభితా మేరకు అర్హతలు బట్టి వారికి అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జాబ్ మేళా రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ పై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదే రోజున నియమక ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ నిరుద్యోగ ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెడు వ్యసనాలకు బానిస కాకుండా యువత కు ఈ జాబ్ మేళా ద్వారా ఉపాధి లభిస్తుందని తెలిపారు. దూరం అని కాకుండా ఎక్కడ అవకాశం వస్తే ఆ జిల్లాకు వెళ్లాలని, నేను కలెక్టర్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉద్యోగం చేస్తున్నామని అన్నారు. యువతి ,యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ శాఖ ద్వారా కూడా పెద్ద ఎత్తున జాబ్ మేళా పై ప్రచారం కల్పిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కేటీపీఎస్ సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఎం ధర్నా...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)ఏప్రిల్ 9: -కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం నగర కమిటీ సభ్యులు కె సత్తిరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి కుటుంబాలపై అత్యంత దారుణంగా భారాలు వేస్తుందన్నారు. పెట్రోల్ డీజిల్పై సుంకాల పేరుతో గ్యాస్పై నేరుగా 50 రూపాయలు పెంచారని తెలిపారు. దీనివల్ల నిత్యావసర సరుకుల ధరలు పెరిగి పరోక్షంగా ప్రజలపై మరింత భారం పడుతుందన్నారు. ఒక ప్రక్క దేశంలో నిరుద్యోగం తాండవిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమయంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రజలపై మతాల మధ్య చిచ్చు పెట్టి మరిన్ని భారాలు వేస్తుందని విమర్శించారు. తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సీపీఎం నగర కన్వీనర్ వీరబాబు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చే ముందు వచ్చేది అచ్చే దిన్ అన్న విషయాన్ని ప్రస్తావించారు. ఎవరికి అచ్చేదిన్ అని ఆనాడే సీపీఎం ప్రశ్నించిందన్నారు. సామాన్య మధ్యతరగతి కుటుంబాలపై భారాలు వేస్తూ కార్పొరేట్లకు సంపద పెంచడమే బీజేపీ మోడీ విధానాలని విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నా మనదేశంలో పెట్రోల్,




డీజిల్, గ్యాస్ ధరలు పెరగడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు ఈ విషయాలు గమనించకుండా మతాన్ని, విశ్వాసాలను చర్చ పెట్టి ప్రజలను విభజించి కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి మద్దతిస్తున్న చంద్రబాబు, పవన్ ప్రజల పక్షాన చిత్తశుద్ధిగా నిలబడాలన్నారు. గాడిమొగ గ్యాస్ ఉమ్మడి జిల్లా వాసులకు100 రూపాయలకే సరఫరా చేయాలని డిమాండ్ సీపీఎం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణతో పాటు చంద్రమళ్ళ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, జి భూలక్ష్మి, టి రాణి, ఆర్ తలుపులమ్మ, కె పోలితల్లి, కె సత్తిబాబు, వి కుమారస్వామి, టి వీరబాబు, రాజు, నరేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

# జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

తొర్రూరు ఏప్రిల్ 09(నిజం చెప్పుతాం)బాలవికాస అనుబంధ సంస్థ అయిన జనవికాస ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చలివెంద్రం ధాత,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్ మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులకు దాహార్తిని తీర్చడానికి చాలివేంద్రాలు పెట్టించడం జరిగిందని అన్నారు. బాలవికాస సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ దేవేందర్,బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ ఎం. రమ,కారొబార్ బుచ్చిలింగం, వల్లపు రాఘవులు, సుధాకర్, రమేష్,రాము, బాలవికాశ మహిళలు, రేష్మ, సరిత, రమ్య, యమున, అర్చన, గ్రామస్తులు పాల్గొన్నారు.




# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

**- కాంగ్రెస్ యువజన నాయకులు పుప్పాల మధుకుమార్.**

తొర్రూరు ఏప్రిల్ 09 (నిజం చెప్పుతాం )మహబూబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో బుధవారం రోజున కాంగ్రెస్ యువజన నాయకులు పుప్పాల మధుకుమార్ మాట్లాడుతూ,రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నిరుద్యోగ యువతీ యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని,నిరుద్యోగులకు ఈ పథకముకు గొప్ప వరం,గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వాలు చేయని ఒక గొప్ప సాహసం చేసి నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉన్నదని మరొకసారి నిరూపించారు.అందుకే నిరుద్యోగ యువత కోసం స్వయం ఉపాధి కింద రాజీవ్ ర యువ వికాస్ పథకాన్ని తీసుకొచ్చి ఆర్థిక సాయం చేస్తున్నామని,6వేల కోట్లతో



చేపట్టనున్న ఈ పథకం ద్వారా 5 లక్షల మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూరుతుంది,ఒక్క లబ్ధిదారునికి 4 లక్షల రుణం మంజూరు చేయనున్నారని,60 నుండి 80 శాతం రాయితీతో ఈ రుణాలు మంజూరు చేయనున్నారని తెలిపారు.నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఇంత పెద్ద నా నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఇది మొట్టమొదటిసారి.ఈనెల 14వ తారీకు వరకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని అప్లై చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను.ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని మరొకసారి నిరూపించారు.చదువుకున్న యువత అన్ ఎంప్లాయిమెంట్ గా మిగిలిపోకూడదని, ఒక సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ఏర్పాటు చేసుకోవడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది.

# అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు ఏప్రిల్ 09(నిజం చెప్పుతాం) అంగన్వాడి సేవలను గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఎసిడిపిఓ ఇందిరమ్మ అన్నారు. మండలంలోని ఖానాపురం గ్రామంలో పోషకాహారం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీలు, పిల్లలకు పౌష్టికరమైన ఆహారం అంగన్వాడీల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి సెంటర్లలోనే పౌష్టిక ఆహారం అందుతాయన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గౌసియా, అంగన్వాడి టీచర్, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




# పవన్ తనయుడు కోలుకోవాలని పూజలు చేసిన బాపట్ల జనసైనికులు..

బాపట్ల (నిజం చెపుతాం) డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనయుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని... జనసేన నాయకులు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.. ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తనయుడు మార్క్ శంకర్కు సింగపూర్లోని గాయాలయ్యాయని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. సింగపూర్లోని ఓ ప్రైవేట్ విద్యాసంస్థలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మార్క్ శంకర్కు గాయాలయ్యాయని ప్రాథమిక సమాచారం. మార్క్ శంకర్ గాయాల నుంచి త్వరగా కోలుకోవాలని బాపట్ల జనసైనికులు బుధవారం శ్రీ సువచ్చల సమేత ప్రపత్యాంజనేయస్వామి ఆలయం వద్ద ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులను చెల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీ మార్క్ శంకర్ ఆరోగ్యం బాగుండాలని తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జనసైనికులు గుడిలో చర్చిలో మసీదుల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని తెలుగు ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలిపారు...ఈ కార్యక్రమంలో



కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు కారుమూరి అంజనేష్,పసుపులేటి మహేష్, కామిశెట్టి సాయిబాబు, కోకి రాజశేఖర్ రెడ్డి, పడమటి ధర్మారావు, చిలకల సురేంద్ర, విష్ణుమొలకల చంద్రమోహన్, పడమటి ధర్మారావు, దండుప్రోలు కిషోర్,బుర్రీ కిషోర్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# 0-6 సంవత్సరాల మధ్య ఉన్న చిన్నారులకు వెంటనే ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించాలి..

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

కాకినాడ, ఏప్రిల్ 9 (నిజం ప్రతినిధి):జిల్లాలో 0-6 సంవత్సరాల మధ్య ఉన్న చిన్నారులకు వెంటనే ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించాలని, ఆధార్ నంబర్ లేని చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహార సేవలు నిలిపివేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి, సీడీపీవోలు, పోస్టల్, సీఎస్సీ, ఆధార్, జీఎస్డబ్ల్యూఎస్ అధికారులతో ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు ఆధార్ రిజిస్ట్రేషన్, ఆధార్ నమోదు క్యాంపులు నిర్వహణ ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారం పొందుతున్న 0-6 చిన్నారులకు తప్పనిసరిగా ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఆధార్ నెంబరు లేని చిన్నారులకు రానున్న మే నెల నుంచి అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహార సేవలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఆధార్ రిజిస్ట్రేషన్ కొరకు ప్రత్యేక క్యాంపుల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. సీడీపీవోలు, పోస్టల్, ఆధార్ రిజిస్ట్రేషన్ కోఆర్డినేటర్స్ సమన్వయంతో పనిచేసి ఈ ఆధార్ క్యాంపు నిర్వహణ సజావుగా సాగేలా చూడాలన్నారు. కొత్త ఆధార్ రిజిస్ట్రేషన్ కొరకు పోస్టల్ ఆధార్ సెంటర్లు, సీఎస్సీ సెంటర్లలోను, ఆధార్ నందు మార్పులు,




చేర్పులను సబ్ పోస్ట్ ఆఫీస్, సచివాలయాల్లోను చేపట్టాలన్నారు. వివిధ ప్రాంతాల్లోని అంగన్వాడిలోని మౌలిక సదుపాయాలు ఇతర మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ కె విజయ కుమారి, వివిధ ప్రాంతాల సీడీపీవోలుబీ పోస్టల్ ఆధార్ మానేజర్ రాజు కుమార్, సీఎస్ఈ ఆధార్ మానేజర్ ఆదిత్య, జీఎస్డబ్ల్యూఎస్ ఆధార్ కో ఆర్డినేటర్ శంకర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక పక్క తొలగిస్తున్నారు -మరో పక్క ఆక్రమిస్తున్నారు

**- నిద్రపోతున్న కార్పొరేషన్ అధికారులు**
**- ట్రాఫిక్ సమస్యగా మారుతున్న వైనం**
**- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు**



మచిలీపట్నం, ఏప్రిల్ 9,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో ఆక్రమణల తొలగింపు వేగంగా జరుగుతుంటే,మరోపక్క తిరిగి అంతే వేగంగా ఆక్రమణలు ప్రారంభ మవుతున్నాయి.దాదాపు గత నెల రోజుల నుండి పట్టణంలో వున్న ఆక్రమణల తొలగింపు జరుగుతున్నాయి.ప్రధానంగా డ్రైనేజీలు ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న బడ్డీ కోట్లను తీసేస్తున్నారు.ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల్లో డ్రెయినేజీ లపై ఉన్న బడ్డీ కోట్లను సైతం తొలగిస్తున్నారు.అంతవరకు బాగానే ఉంది.ప్రధాన రహదారుల వెంబడి ఉన్న బడ్డీ కోట్లు వల్ల రెండు సమస్యలు తలెత్తుతున్నాయి. ఒకటి డ్రైనేజీలలో పూడిక తీయ లేక పోతున్నారు.దీని కారణంగా వర్షాకాలంలో వర్షపు నీరు పారటానికి అవకాశం లేకుండా పోతోంది. గంటల తరబడి వర్షపు నీరు రోడ్లపై నిలిచి పోతున్నాయి.ఒక్కొక్క సారి నీరు తగ్గటానికి రెండు,మూడు రోజులు సైతం పడుతోంది.అందుకు గాను డ్రైనేజీలుపై ఉన్న ఆక్రమణలను తొలగిస్తున్నారు. ఇంక రెండవ కారణం ఏమిటంటే బడ్డీ కోట్లు,తోపుడు బండ్లు ద్వారా వ్యాపారాలు కొనసాగిస్తున్న వారివల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తు తోంది.వీరి వ్యాపారాలు ఏవిధంగా సాగిస్తున్నారంటే రోడ్లపైకి వచ్చి తమ వ్యాపారాలు చేసుకుంటున్నారు.దానికి తోడు ప్రజలు సైతం కొనుగోలుకోసం వచ్చి రోడ్లపైనే వాహనాలు నిలిపి కొనుగోలు చేసుకుంటున్నారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువే.వీటి కారణంగా ఇటీవల కాలంలో ఆక్రమణల తొలగింపును కాస్త కఠినం గానే చేస్తున్నారు.అంతవరకు బాగానేవుంది.కానీ ఒక పక్క తొలగిస్తుంటె,మరోపక్క ఏదో ఒక రూపంలో ఆక్రమణలు తిరిగి ప్రారంభ మవుతున్నాయి.పట్టణంలో ప్రధాన కూడల్లో ఒక టైన రేవతి సెంటర్లో బడ్డీ కోట్లను తొలగించారు.రహదారులు చాలా విశాలంగా కనిపించాయి.విశాల మైన రహదారులను చూసి ప్రజలు ఆశ్చర్య పోయారు.ఇంత జాగా వుందా అని నోరెళ్ళ బెట్టారంటే అతిశయోక్తి కాదు. కానీ ఇదంతా మూడు నాళ్ళ ముచ్చటే అని ప్రజలకు తరువాత అర్థమయ్యింది.నాలుగు రోజులు మమ అనిపించి చిరువ్యాపారులు తిరిగి తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.ఐతే ఈసారి మాత్రం బడ్డీ కోట్లను పెట్టుకోకుండా చిన్నపాటి తోపుడు బల్లను,బడ్డీ లను పెట్టుకుని వ్యాపారాలు సాగిస్తున్నారు.పేరుకే బడ్డీ కోట్లు లేవుగాని వ్యాపారాలు తిరిగి కొనసాగిస్తున్నారు.రోడ్లపై కి వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు.తిరిగి యధా ప్రకారం ట్రాఫిక్ ఇబ్బందులు తప్పటం లేదు.ఇక అగ్ని మాపక శాఖ కార్యాలయం పక్కనే పుచ్చకాయలు వ్యాపారం చేసుకునే వ్యాపారులైతే ఏకంగా రో డ్డును ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారు.ఇది పట్టణంలో ప్రధాన రహదారి.అడ్డగోలుగా వ్యాపారాలు చేస్తున్నా ఇటు కార్పొరేషన్ అధికారులు గాని అటు పోలీస్ శాఖ గాని పట్టించుకోక పోవటం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నా ఏమిచేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.రహదారులు విశాలంగా ఉంటే ప్రజల రాకపోకలకు ఎటు వంటి ఇబ్బందులు ఉండవు.కానీ ఆక్రమణల తొలగిపు కేవలం డ్రెయినేజీ వ్యవస్థ కోసమేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ విషయంలో కార్పొరేషన్,పోలీస్ శాఖ ల పని తీరు పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అసలు ఆక్రమణల తొలగింపు దేనికోసమని నిలదీస్తున్నారు.చేసే పనుల్లో పార దర్శకత్వం వుండాలని,ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకొని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

# పండరీ పురంలో గోశాల నిర్మాణం..



మచిలీపట్నం,ఏప్రిల్ 9,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నం చిలకలపూడి లో వేంచేసియున్న శ్రీ పాండురంగ స్వామివారి దేవస్థానం లో నూతనంగా గోశాలను నిర్మించారు.గోసంరక్షణార్థం తోట సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు దేవస్థానంలో ఏర్పాటు చేసారు.ఉదయం శాస్త్రోక్తంగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు.దేవస్థానం నిర్వాహకులు,ప్రధాన అర్చకులు టేకి నరసింహం గోమాతలకు పూజలు చేశారు.ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ గోవులను రక్షించుకోవడం మన సాంప్రదాయం అని చెప్పారు.హిందూ మతంలో గోవులకు ఒక ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు.భక్తులు గోవులను పూజించటం ద్వారా దేవతా మూర్తులను పూజించినట్లు అవుతుందని తెలిపారు.దేవస్థానంలో గోశా లను నిర్మించటం అభినందనీయం అని అన్నారు.కాగా గోశాల నిర్మాణానికి సహకరించిన గోల్డ్ ప్రిన్స్ అధినేత చలమలశెట్టి దంపతులకు దేవస్థానం తరుపున స్వామివారి ప్రతిమను టెకి నరసింహం అందచేసారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

# బాల్యవివాహాల పురోగతిపై రివ్యూ మీటింగ్



కాకినాడ, ఏప్రిల్ 9 (నిజం ప్రతినిధి): బుధవారం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ న్యూఢిల్లీ వారు కాకినాడ కలెక్టరేట్ జిల్లా రెవిన్యూ అధికారి ( డి ఆర్ ఓ) కాకినాడ జిల్లా వారి ఛాంబర్ లో కాకినాడ జిల్లాలో జరుగుతున్న బాల్యవివాహాల పురోగతిపై రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా తరఫున జిల్లా రెవిన్యూ అధికారి ( డి ఆర్ ఓ) జె. వెంకట్రావు మరియు స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి కుమారి కె. విజయ కుమారి , పోలీస్ శాఖ నుండి శక్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్ర రావు , విద్యాశాఖ ఎ డి శ్రీరామ్ , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ శ్రీమతి కె. బుల్లి రాణి, సర్వ శిక్ష అభియాన్ నుండి ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ కె. హరికృష్ణ మరియు బాలల పరిరక్షణ విభాగం నుండి బాలల పరిరక్షణ అధికారి సి హెచ్ వెంకట్రావు , బాలల సంరక్షణ అధికారులు శ్రీనివాస్, జె. విజయ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వారు మాట్లాడుతూ బాల్యవివాహాలకు సంబంధించి సమాచారం తెలిసిన వెంటనే గ్రామస్థాయిలో గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శి, ( జి ఎం ఎస్ కె) విలేజ్ రెవిన్యూ అధికారులు,( వి ఆర్ ఓ) గ్రామ పంచాయతి కార్యదర్శులు పూర్తిస్థాయిలో ప్రతిభను కనబరుస్తూ జిల్లా లో ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, అదేవిధంగా బాల్య వివాహ నిరోధక చట్టం లో సెక్షన్ 13 ప్రకారం బాల్య వివాహ నమోదైన వెంటనే ఇంజక్షన్ ఆర్డర్ తీసుకోవాలని తెలియజేశారు .బాల్య వివాహం జరిగినయెడల వాళ్లపై చట్టపరంగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని తెలిపి వున్నారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి ( డి ఆర్ ఓ) వారు జిల్లా అధికారులతో మాట్లాడుతూ గ్రామ స్థాయి మరియు మండల స్థాయి బాల్య వివాహ నిరోధక అధికారులకు బాల్య వివాహాలు నమోదైనప్పుడు తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయాలని మరియు గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు విధిగా ప్రతి నెల మొదటి శుక్రవారం మరియు 3వ శుక్రవారం విధిగా సమావేశాలుహనిర్వహించి కాకినాడ జిల్లాను బాల్య వివాహరహిత జిల్లాగా మరియు బాలల స్నేహ పూరిత జిల్లాగా తీర్చిదిద్దాలనిహఆదేశించారు.

# టీడీపీ ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన..





**- ప్రతీ బుధవారం ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరణ...**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరోరామరాజు)( ఏప్రిల్ 9: -జిల్లా టీడీపీ ఆధ్వర్యంలో కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా దర్బార్ వినతుల స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తొలిసారిగా జిల్లా కేంద్రం కాకినాడలో ప్రారంభమైన ఈ దర్బార్లో తమ సమస్యలను అందించేందుకు టీడీపీకి చెందిన కార్యకర్తలు, సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు అధికంగా హాజరయ్యారు. వీరి నుండి వినతులను తీసుకొని కార్యకర్తలకు పార్టీ నుండి, ప్రజలకు అధికారుల నుంచి ఆ సమస్యకు పరిష్కార మార్గం చూపేలా ఈ దర్బార్ను నిర్వహిస్తున్నారు. కార్యాలయంలో ముందు కార్యకర్తలు కాకినాడ రూరల్, పిఠాపురం నియోజవర్గంలకు చెందిన నాయకులు టీడీపీ అధినాయకత్వం తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తమ సమస్యలకు పరిష్కారం చూపించాలంటూ పట్టు పట్టడంతో పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ వారిని సముదాయించి ఇకనుండి ప్రతీ బుధవారం జిల్లాలో ఉన్న ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో దర్బార్ను నిర్వహించి అక్కడ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దాంతో వారు శాంతించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజాదర్బార్ కార్యక్రమ ప్రాముఖ్యతను అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ వివరించారు. పది నెలల్లో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్ ముగ్గురు కలిసి రాష్ట్రానికి అధిక స్థాయిలో నిధులు తీసుకొచ్చి పలు అభివృద్ధి పనులు చేసేందుకు నాంది పలికారన్నారు. ప్రాముఖ్యత ఉన్న సమస్యను ప్రతిపక్ష వైసీపీ వారు కూడా చెప్పినా దాని పరిగణలోకి తీసుకొని అక్కడి కార్యకర్తల సూచన మేరకు పరిష్కారం చేస్తానని చెప్పారు. ముఖ్య అతిథి రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ కుమార్ మాట్లాడుతూ కార్యకర్తల్లో అసహనం ఉందని తెలిసి ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం చేపట్టమన్నారు. ప్రతీ బుధవారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమాలకు తాను హాజరయ్యేలా ప్రయత్నిస్తానన్నారు. కాకినాడ రూరల్, పిఠాపురం నియోజక వర్గంలలో ఉన్న టీడీపీ కార్యకర్తలలో అసహనం ఉందని దాన్ని సమన్వయం చేస్తానన్నారు. తనకు ఎంపీ లాండ్స్ అందాయని ఈ నిధులతో ఎదిగే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారుచేసి ఇంకా వారిలో నైపుణ్యం పెంచేందుకు వీటిని వినియోగిస్తానని చెప్పారు. ఇంకా కాకినాడతో పాటు హైదరాబాదులో ఉన్న పారిశ్రామిక వేత్తలతో తనకు సంబంధాలు ఉన్నాయని నిరుద్యోగ సమస్య తీర్చి ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి చేస్తానని సతీష్ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్పలు ప్రసంగించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ), టీడీపీ నేతలు చిక్కాల రామచంద్రరావు, పిల్లి అనంతలక్ష్మి, ఎస్వీఎస్ఎన్ వర్మ, పిల్లి సత్యనారాయణ మూర్తి, ఎండి జహీరుద్దీన్ జిలానీ, ఎండి సయ్యద్, వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వర్లు, పెంకే శ్రీనివాస్ బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, బోళ్ళ కృష్ణ మోహన్, రామదేవు సీతయ్య దొర, వేటుకూరి నాగమణి, మల్లిపూడి వీరు, కటకంశెట్టి సత్య ప్రభాకర్, ఆళ్ల బాలకృష్ణ, గుత్తుల వెంకటరమణ, కొల్లాబత్తుల అప్పారావు, తోట నవీన్, సబ్బతి ఫణీశ్వరరావు, ఉండవెల్లి వీర్రాజు, తదితర నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత...

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ:**






తంగళ్లపల్లి, ఏప్రిల్ 9, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం రామన్నపల్లె, అంకుసాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నేత మందాటి తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమంలో బాగంగా చేపట్టిన రాజ్యాంగా పరిరక్షణ యాత్రలో పాల్గొన్న నాయకులు, గ్రామస్థులు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించిన కాంగ్రెస్ లీడర్లు. అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి దేశ వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలలో ఐక్యత సాధించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్న టోనీ, పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ను, రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపణ. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని మండిపడ్డ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని విచ్ఛినం చేయాలన్న బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటిలకు అమలు చేస్తూ, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తుందనీ మాట్లాడిన నేతలు, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడే ధ్యేయంగా సాగిన పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండిలా పరుగులు పెడుతున్నాయని తెలిపిన లీడర్లు, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పేర్కొన్న నేతలు, ఈ కార్యక్రమంలో మండల, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సమస్యపై సబ్ కలెక్టర్ వేద స్వరూప్ ని కలిసిన తాండ్ర...




బాపట్ల (నిజం చెపుతాం) అన్నమయ్య జిల్లా వాల్మీకి పురంలో మాజీ సైనికుని కుటుంబానానికి జరిగిన అన్యాయం పై అదేవిధంగా మదనపల్లి అసోసియేషన్ మాజీ సైనికుల పై నమోదు కాబడిన పిర్యాదు పై మదన పల్లి సబ్ కలెక్టర్ వేద స్వరూప్ %ఖూూ% గారికి వినతి పత్రాన్ని అందించి న్యాయం చేయాలని కోరుతున్న రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. సబ్ కలెక్టర్ వేద స్వరూప్ గారు సానుకూలంగా స్పందించి బాధిత మాజీ సైనికుని కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని అదేవిధంగా ఈ విషయం పై పోరాడుతున్న మాజీ సైనికుల పై పెట్టిన కేసు విషయాన్ని కూడా పరిశీలించి పోలీసు వారికి దిద్దుబాటు చర్యలకు ఆదేశాలు ఇస్తాను అని స్పష్టంగా తెలియ జేయటంతో రాష్ట్ర కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్, మదనపల్లి అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు, ప్రొద్దుటూరు అసోసియేషన్ అధ్యక్షులు బాలా వీరా రెడ్డి, కదిరి అధ్యక్షులు గంగన్న మొదలగు వారు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం



తంగళ్లపల్లి, ఏప్రిల్ 9, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వం పొందినటువంటి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటు వంటి భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ మాట్లాడుతూ, ఈ క్రియాశీలక సభ్యత్వం పొందినటువంటి కార్యకర్తలు అందరూ కూడా చురుగ్గా పని చేయాలని, రాబోయేటువంటి స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా పోటీ చేయాలని, అలాగే ఇంత పెద్ద పార్టీ కార్యాలయాన్ని మైంటైన్ చేస్తున్నటువంటి అధ్యక్షులు వారిని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే ప్రోచ్ఛాహంతో మున్ముందు తంగళ్ళపల్లి మండలంలోని భారతీయ జనతా పార్టీ బలోపేతంగా ఉండాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, పోకల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రెడ్డిమల్ల ఆశిర్వాద్, ఉపాధ్యక్షుడు బక్కశెట్టి రాజేందర్, మహిళా అధ్యక్షురాలు కోడం భవిత, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, బాత్ అధ్యక్షులు బోలగం భాస్కర్ గౌడ్, రెడ్డిమల్ల సుకేందర్, సీనియర్ నాయకులు తుపాకుల సత్యనారాయణ, ఇటికల మహేందర్, నక్క అశోక్, కటకం మధుసుధన్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఈ.వి.యం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 09 (నిజం చెపుతాం) ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. నిరంతర నిఘా కొరకు ఎంతమంది పోలీసుకు విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు అడిగి రిజిస్టరు ను పరిశీలించారు.గోదాముకు నిరంతరం పోలీస్ భద్రత, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ కల్పించడం జరుగుతుందని పోలీస్ సిబ్బంది తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, పాండు నాయక్, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్‌కి భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్ల అందజేత..

**- వనపర్తి జిల్లా కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ.. బి ఐ ఎస్ వాలెంటరీ..**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 09 (నిజం చెపుతాం)ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు ఆహారం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ వారిచే వితరణ చేయబడిన భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్లను వనపర్తి జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు నేడు అందజేయడం జరిగింది.వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి బిఐఎస్ కేర్ యాప్ గురించి వివరించడం జరిగింది.ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వివరాలు బి ఐ ఎస్ క్వాలిటీ కనెక్ట్ యాప్ లో సేకరించడం జరిగింది. అదేవిధంగా బిఐఎస్ కేర్ యాప్ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ గారికి డౌన్లోడ్ చేయడం జరిగింది.భారత నాణ్యత ప్రమాణాల సంస్థ వివిధ రకాల వస్తువులు వాహనాలు పరికరాలు పనిముట్లు తినుబండారాలు ఆహార ఉత్పత్తులు వంట నూనెలు ఆభరణాలు వస్త్రములు, మందులు ఎరువులు పురుగు మందులు విత్తనాల లాంటి అనేక రకాల ఉత్పత్తుల తయారీ కోసం నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేసి ఆయా కంపెనీలకు అమ్మకం లైసెన్స్ మరియు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది. అమ్మకం ధర తయారీ తేదీ కాలపరిమితి వారంటీ గ్యారెంటీ మొదలగును అనిత ప్రమాణాలను వినియోగదారులు తనిఖీ చేసుకొనుటకు ఉపయోగపడే బిఐఎస్ కేర్ యాప్ ఉపయోగం మొదలగు వివరాలతో కూడిన బ్రోచర్లను, వనపర్తి జిల్లా వినియోగదారుల మండల్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వినియోగదారుల



మండలి సభ్యులు బంకల రవీందర్,శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్‌కి భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్ల అందజేత..

**- వనపర్తి జిల్లా కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ.. బి ఐ ఎస్ వాలెంటరీ..**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 09 (నిజం చెపుతాం)ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు ఆహారం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ వారిచే వితరణ చేయబడిన భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్లను వనపర్తి జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు నేడు అందజేయడం జరిగింది.వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్ కి బిఐఎస్ యాప్ గురించి వివరించడం జరిగింది. కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్ వివరాలు బి ఐ ఎస్ క్వాలిటీ కనెక్ట్ యాప్ లో సేకరించడం జరిగింది. అదేవిధంగా బిఐఎస్ కేర్ యాప్ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్ కి డౌన్లోడ్ చేయడం జరిగింది.భారత నాణ్యత ప్రమాణాల సంస్థ వివిధ రకాల వస్తువులు వాహనాలు పరికరాలు పనిముట్లు తినుబండారాలు ఆహార ఉత్పత్తులు వంట నూనెలు ఆభరణాలు వస్త్రములు,



మందులు ఎరువులు పురుగు మందులు విత్తనాల లాంటి అనేక రకాల ఉత్పత్తుల తయారీ కోసం నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేసి ఆయా కంపెనీలకు అమ్మకం లైసెన్స్ మరియు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది. అమ్మకం ధర తయారీ తేదీ కాలపరిమితి వారంటీ గ్యారెంటీ మొదలగును అనిత ప్రమాణాలను వినియోగదారులు తనిఖీ చేసుకొనుటకు



ఉపయోగపడే బిఐఎస్ కేర్ యాప్ ఉపయోగం మొదలగు వివరాలతో కూడిన బ్రోచర్లను, వనపర్తి జిల్లా వినియోగదారుల మండల్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి సభ్యులు బంకల రవీందర్,శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# నేషనల్ యూనియన్ స్టూడెంట్ ఆఫ్ ఇండియా 55వ ఆవిర్భావ దినోత్సవం..



**- శ్రీకాంత్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 09 (నిజం చెపుతాం)నేడు ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 55వ ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవం జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ శ్రీమతి ఇందిరా గాంధీ 1971 వ సంవత్సరంలో ఎన్ ఎస్ యు ఐ స్థాపించడం జరిగింది . ఆనాడు ఇందిరాగాంధీ యువత రాజకీయం లో రాణించాలని ఎన్ ఎస్ యు ఐ నీ స్థాపించడం జరిగింది. నేడు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో మా పోరాటం కొనసాగుతోంది.ఫీజులు మరియు స్కాలర్షిప్లను తగ్గించడం నుండి రిజర్వేషన్లపై దాడులు మరియు రికార్డు స్థాయిలో నిరుద్యోగం వరకు ఎన్నో అంశాల పై ఎన్ ఎస్ యు ఐ పోరాటం చేస్తుంది.అని పేరుకొన్నారు ఈ అంశాల పై ఎన్ ఎస్ యు ఐ గట్టిగా పోరాడుతుంది అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి టౌన్ కాంగ్రెస్ నాయకులు మరియు ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ ,గంధం కుమార సంగక్కర, అనిల్ ,యశ్వంత్ ,విజయ్ విద్యార్థులు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 09 (నిజం చెపుతాం)బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో రహదారుల విస్తరణ పెండింగ్ పనులపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి రెవెన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాల నుండి పెబ్బేరు రోడ్డు వైపు రహదారి, పానగల్ రోడ్డు, హైదరాబాద్ రోడ్డు, సహా మిగతా పెండింగ్ రహదారుల విస్తరణకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. సంబంధిత మార్గాల్లో ఉన్న ఇళ్లకు మార్కింగ్ ఇవ్వకపోతే వారంలోపు ఇవ్వాలని సూచించారు. ఆయా ఇళ్లకు సంబంధించి ఇదివరకే పరిహారం ఇచ్చి ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. రెవెన్యూ,



మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనులు ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్



రమేష్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు దేశా నాయక్, సీతారామస్వామి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

# బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



చందుర్తి ఏప్రిల్ 9(నిజం న్యూస్):చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయులుగా సేవలందించి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు మద్రిపల్లి సౌజన్య, ఆరపల్లి సునీత, లకావత్ రవి, విశ్వనాతచారి లకు ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి ఆద్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు, ప్రధానోపాధ్యాయులు ముఖేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాల విలువైనదని చిన్న పిల్లాడిలా పాఠశాలకు వచ్చి చదివి ఉపాధ్యాయ వృత్తి పోంది తన జీవితాంతం పాఠశాలలోనే జీవితాన్ని గడిపేది ఒక్క ఉపాద్యాయుడేనని అన్నారు, తన సేవా జీవితకాలం అంతా విద్యార్థుల విలువైన జీవితాలుగా మెరుగు పరచడానికే తను కృషి చేస్తాడని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకున్నప్పుడు ఉపాధ్యాయుడు ఆనందాన్ని పొందుతాడని,మట్టిలోని మానిక్యాలు వెలికి తీసినట్లు పిల్లల్లో గల ప్రతిభను వెలికి తీసి వారి జ్నానాన్ని ప్రపంచానికి అందిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మేకల పద్మ, న్యాతరి నాగమణి, చింతల హరిష్మా, నవ్య, మాదవి,రేగొండ సత్యనారాయణ, ఎడ్ల కిషన్, సురేష్,శ్రీలత, రజిత, రమేష్, ఉమ సురేష్ పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చందుర్తి ఏప్రిల్ 9(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రం లో బీజేపీ మండల పార్టీ కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సిరిసిల్ల నియోజకవర్గం కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి హాజరై పార్టీ సిద్ధాంతాలు, పార్టీ ఆవిర్భావ ఆవశ్యకత, పార్టీ కార్యకర్తలు 45 సంవత్సరాల కాలంలో ఎదురుకున్న ఒడిదుడుకులు, పార్టీ అంచెలంచెలుగా ఎదిగిన విధానం, పార్టీ నిర్మాణం, నరేంద్ర మోడీ నాయకత్వం లో జరిగిన అభివృద్ధి, చారిత్రాత్మక విజయాలు లాంటి పలు విషయాలను రెండు సీట్లు ఉన్న పార్టీ ఇప్పుడు 300 సీట్లు పైచిలుకు రావడం దేశ వ్యాప్తంగా అత్యంత ఎక్కువ గల కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఉండడం ఒక బీజేపీతోనే సాధ్యం అని కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ పొంచెట్టి రాకేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపఅధ్యక్షులు చిలుముల హనుమయ్య చారి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చింతకుంట సాగర్, యువ మోర్చా అధ్యక్షుడు మోత్కుపల్లి రాజశేఖర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పాటి సుధాకర్, చిర్రం తిరుపతి, గడిగొప్పుల జీవన్, అయోధ్య పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ పట్టా పొందిన మాధురి





చందుర్తి ఏప్రిల్ 9(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రానికి చెందిన మేడిశెట్టి మాధురి వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకున్న మాధురి బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంబిబిఎస్ పట్ట పొందింది.. మేడిశెట్టి శ్రీనివాస్ స్వప్న ల కూతురైన మాధురి ఎంబిబిఎస్ పట్టా పొందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



తంగళ్లపల్లి, ఏప్రిల్ 9, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతిరెడ్డి, డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోస పోవద్ధని రైతులూ ఈ ఐకెపి కేంద్రంలోనె ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఎంసి చైర్మన్ వేముల స్వరూప తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ నరసింగం గౌడ్ డైరెక్టర్లు. ఏఎంసీ డైరెక్టర్ గుగ్గిళ్ళ రాములు,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు ,మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, కాంగ్రేస్ పార్టీ జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి , గడ్డమీది శ్రీనివాస్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జి గడ్డం మధుకర్ (చోటు), గుండి పరశురామ్,హనీఫ్ , ఆనందం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### - డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి, ఏప్రిల్ 9, నిజం చెపుతాకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో విద్యా, వైద్యంతో పాటు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం మండల పరిధిలోని బండ రామారం, మంచ తండా, అన్నారం, వెలుగుపల్లి,కొత్తగూడెం, గుడి తండా గ్రామాల్లో ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో వేల కోట్ల రైతుల రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాళ్లు గుట్టలకు కూడా కోట్ల రూపాయలను రైతుబంధు పేరా ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత గత ప్రభుత్వానిదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనలో వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక నిబంధనలు రూపొందించడం జరిగిందని సాగు చేసే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఉంటాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తాలు, మట్టి పెల్లలు లేకుండా వడ్లు ఆరబెట్టుకుని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే ఏ గ్రేడ్ రకం రూ.2,320 మద్దతు ధర పొందాలని సూచించారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య సొసైటీ వైస్ చైర్మన్ మోడేమ్ శ్రీలత, డైరెక్టర్ బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,తహసిల్దార్ దయానంద్, ఏపిఎం కొమ్ము రాంబాబు,



ఆర్ఐ రవీందర్ రెడ్డి, సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సీసీ రామయ్య, సిఎఫ్ నర్సింగ్ రావు,,మడ్డి కృష్ణమూర్తి,జై భీమ్ జై బాపు మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, కొండ రాజు, పెద్దబోయిన అజయ్, ప్రవీణ్ రెడ్డి,కుంచాల శ్రీనివాస్ రెడ్డి, మిట్టగడుపుల అనూక్,గుండగాని సుధాకర్, పోడేటి యాదగిరి,ఆయా గ్రామాల ఏవోలు, సంఘ బంధం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ యజమానులకు కార్మికులు మధ్య ఒప్పంద చర్చలు పరిష్కారమైనది...

హుజూర్ నగర్ ఏప్రిల్ 9 నిజం చెప్పుతాం న్యూస్హుజూర్నగర్ , పార్బోయిల్డ్ రైస్ మిల్, యజమానులకి , కార్మికులకు ( డ్రైవర్స్) మధ్య కొన్ని రోజులుగా వేతన ఒప్పంద చర్చల కొరకు ఏర్పడిన ప్రతిస్తంభన,నేడు పరిష్కారమైనది, రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే వేతన ఒప్పంద, చర్చలు అనేకమార్లు వాయిదా పడుతూ వస్తున్నాయి, నవంబర్ నెల నుండి కొత్త వేతన ఒప్పందం జరగవలసి ఉండగా, కొన్ని అని కారణాలవల్ల వాయిదా పడుతూ నేడు, స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో, యజమానులు , కార్మిక ప్రతినిధులు సుదీర్ఘ చర్చలు చేసి ఒక కొలిక్కి తీసుకురావడం జరిగినది,₹2550, గత వేతనము పై పెంచగా, ఇతర ఆలయన్స్ లు కూడా, పరిష్కారమైనాయి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ రైస్ మిల్లర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యంపటి మధుస్థానిక మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి నరసింహారావుకోటేశ్వరరావు వెంకటనారాయణ ఓరుగంటి నాగేశ్వరరావు, మరియు యూనియన్ ప్రతినిధులు, ఐ ఎన్ టి యు సి, బి ఆర్ టి యు, సి ఐ టి యు, టి ఎన్ టి యు సి, ప్రతినిధులు బెల్లంకొండ గురవయ్య, శీలం శ్రీను. పచ్చిపాల ఉ



పేందర్. శీతల రోషపతి. సలిగంటి జానయ్య, చిట్యాల అమర్నాథ్ రెడ్డి,, సల్వాది సైదులు, హుస్సేన్ సోమయ్య,పర్వతాలు గుండెబోయిన వెంకన్న, తిరపయ్య రెడిథీ వెంకన్న మేకపోతుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ చెక్కులు పేద ప్రజలకు వరం

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు

తుంగతుర్తి ఏప్రిల్ 9 నిజం చెపుతాంతుంగతుర్తి మండలంకొత్తగూడెం గ్రామంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు న్యాయం చేసే ప్రభుత్వా%శీ% అని బడుగు బలహీన వర్గాలకు ఆదుకునే ప్రభుత్వం అన్నారు మన శాసనసభ్యులు నియోజకవర్గాన్ని ఇప్పటికే 1400 కోట్లతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని త్వరలో మరెన్నో అభివృద్ధి పథకాలు ఇస్తారని తెలియజేశారు అనంతరం వారిచేతుల మీదుగా ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది 1. చిర్ర లింగరాజు 60.000 2. చామకూరి వీరస్వామి 34.500 3. వగలగాని ఉప్పలయ్య 23000 పంపిణీ చేయడం జరిగింది ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల కొమురెల్లి, కాంగ్రెస్ నాయకులు పేర్ల చిన్న వీరన్న, కుంచం మైసయ్య, వగలగానిసుదర్శన్, మంగళపల్లి నాగరాజు పాల్గొన్నారు

## రేషన్ కార్డులు మంజూరు చేయాలని తాహ సీల్దార్ సైదులు గౌడ్ కి వినతిపత్రం..

నేరేడుచర్ల, ఏప్రిల్ 9 నిజం చెపుతాం న్యూస్ : ప్రజా పాలనతో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి 12 రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేయాలని నేరేడుచర్ల ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తాసీల్దార్ సురగి సైదులుకు వినతి ప్రతం అందజేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేమునూరి పావని, ఉపాధాక్షురాలు సయ్యద్ రేష్మ, కట్ట కిష్టమ్మ, సిరికొండ శ్యామలతో పాటు సట్టు నాగేంద్ర, నాగమణి, సావిత్రమ్మ, సుజాత, లచ్చుమ్మ, సుమలత తదితరులు ఉన్నారు.



## ముద్ర యోజన దశాబ్ది ఉత్సవాల్లో ప్రధాని చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నసృజనా రెడ్డి

హుజూర్ నగర్ ఏప్రిల్ 9 నిజం చెప్పుతాం న్యూస్ ప్రధానమంత్రి ముద్ర యోజన దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 7వ తేదీన ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి జిల్లా లీడ్ బ్యాంకులో ముద్ర లోన్ పొంది ఉత్తమ ప్రదర్శన కనబరిచిన కలువల సృజన సురేష్ రెడ్డి కి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. ఈ మేరకు ఏడవ తేదీన మధ్యాహ్నం మూడున్నర గంటలకు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా సృజన ప్రశంసా పత్రం తీసుకున్నారు. ముద్ర లోన్ ద్వారా వస్త్ర వ్యాపారంలో రాణించి మంచి స్థాయికిరావడం వల్లే తనను ఈ స్థాయిలో నిలబెట్టిందని భర్త సురేష్ రెడ్డి ప్రోత్సాహంతో హుజూర్ నగర్ లో సాయిబాబా థియేటర్ రోడ్డులో వెన్నెల శారీ సెంటర్ నిర్వహిస్తున్నట్లు మహిళలు బ్యాంక్ ల ద్వారా లోన్లు పొంది అన్ని రంగాల్లో రాణించాలని ఆమె



తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సృజనను పలువురు అభినందించారు.

## పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

### - సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు.

నేరేడుచర్ల, ఏప్రిల్ 9 నిజం చెపుతాం న్యూస్: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశీయంగా పెట్రోలియం ధరలను పెంచడం సరికాదన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశానికి రావుల సత్యం అధ్యక్షత వహించగా సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు యల్లబోయిన



సింహాద్రి, కత్తి శ్రీనివాస రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తదితరులు ఉన్నారు.

## నిరుపేద వధువు కు పుస్తె, మట్టెలు, అందజేత

### - సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త

తుంగతుర్తి ఏప్రిల్ 9 నిజం చెపుతాంభావి తరాలకు మన సనాతన ధర్మం తెలియపరచడం తో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా సదాచార్ ట్రస్ట్ సేవలందిస్తుందని ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని సదాచార్ సేవా మందిర్ లో తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన తల్లి, తండ్రుల ను కోల్పోయిన నిరుపేద వధువుపోల్దాసు రేణుక వైష్ణవి వివాహం నిమిత్తం మిర్యాల శివకుమార్ కవిత దంపతుల ఆర్థిక సహకారం తో అందించారు, ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త, విజయలక్ష్మి దంపతులు వధువు కు నూతన వస్త్రాలు అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త మాట్లాడుతూ శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ ఆశీర్వాదం తో, సాయి ఈశ్వర్ హైదరాబాద్ వారి అధ్యక్షతన సదాచార్ ట్రస్ట్ ప్రారంభించి ఇప్పటి వరకు తెలంగాణా లో 94 మందికి ఆర్థికంగా వెనుకబడిన నిరు పేద వధువు లకు పుస్తె, మట్టెలు, నూతన వస్త్రాలు అందించినట్లు తెలిపారు.అందులో ఒక్క సూర్యాపేట పట్టణం లోనే 64 మంది నిరు పేద వధువు లకు అంద జేసినట్లు తెలిపారు ఆర్థికంగా వెనుక బడిన హిందూ మతం లోని నిరుపేద కుటుంబాలకు చెందిన వారు వధువు



పెళ్లి పత్రిక, ఆధార్ కార్డు , తెల్ల రేషన్ కార్డు తో ముందుగా సంప్రదించాలని తెలిపారు, ఎవరైనా దాతలు సహకారం చేయాలనుకుంటే పుస్తె, మట్టెలు చేపించి ఇచ్చినట్లయితే స్వయంగా మీ చేతుల మీదుగా వధువుకు అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు మిర్యాల శివకుమార్, కవిత, ఈగా విజయలక్ష్మి, హనుమాండ్ల పుష్ప, ఇమ్మడి పద్మ, కళ్యాణి,గుండా మణి కుమార్, పోల్దాసు మహేష్ పాల్గొన్నారు.

## విక్రమ్ రెడ్డి కుటుంబానికి జర్నలిస్టుల ఆత్మీయ పలకరింపు

తుంగతుర్తి, ఏప్రిల్ 9, నిజం చెపుతాంఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వెంపటి మాజీ సర్పంచ్ దాయం విక్రం రెడ్డి కుటుంబాన్ని బుధవారం తుంగతుర్తి జర్నలిస్టులు ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులైన దాయం సుజాత , ఝాన్సీ రెడ్డి పృధ్వి రెడ్డిలను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పూసపల్లి యాదగిరి, ఎండి నజీర్, శేరి సూర్య ప్రకాష్, బింగి వెంకటేశ్వర్లు, గోపగాని లింగమూర్తి, ఓరుగంటి శ్రీనివాస్, కొండగడుపుల ఎల్లయ్య, అండెం సైదులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం



### - శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

నేరేడుచర్ల, ఏప్రిల్ 9 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలోని విద్యార్థులు గ్రాడ్యుయేషన్ డే ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాలి దేవరశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఇలాంటి కార్యాక్రమాల ద్వారా విద్యార్థుల్లో గ్రాడ్యుయేషన్ డే పైన ఒక అవగాహన రావడంతో పాటు ప్రొఫెషనల్ దుస్తులను ధరించిన విద్యార్థులను చూసి వారి తల్లిదండ్రులు అమితానందాన్ని పొందారని, ఇది ఒక తీపి జ్ఞాపకంగా చిరకాలం గుర్తుండి పోతుందన్నారు. అనంతరం విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థ చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం సుధాకర్, ఆర సుజిత, కో ఆర్డినేటరుల నాగేశ్వరరావు, రమేష్ మహశ్వరి, శైలజ, శిరిషా, కృష్ణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

# అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమం



కోదాడ రూరల్ న్యూస్ , తొగర్రాయి. ఏప్రిల్ 09 ( నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య సంస్థ వారు ప్రవేశపెట్టిన పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పసిబిడ్డ జీవితంలో మొదటి 1000 రోజులు పెరుగుదల బాగా ఉంటుంది. అంటే గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాలు పూర్తయ్య వరకు, మొదటి 1000 రోజుల కాలం జీవితకాలం ఆరోగ్యానికి మరియు అభివృద్ధికి పునాది. గర్భం ధరించిన రోజు నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తయ్య వరకు గడిచే దశ బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఈ దశలో 80 శాతం మెదడు అభివృద్ధి ఈ దశలోనే పూర్తవుతుంది. రోగ నిరోధక శక్తి కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది. అందువలనే ఈ దశలో బిడ్డను నిర్లక్ష్యం చేయకుండా తగిన పోషకాహారం చేరవలసిన మైలురాళ్లు గమనించాలి. ఉత్తమమైన శారీరక పెరుగుదల, నేర్చుకునే సామర్థ్యం, దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు నుండి రక్షణ చురుకైన మెదడు, పోషక లోపం నుండి రక్షణ ఇవి తెలియజేయుటకు తొగారాయి గ్రామంలో అంగన్వాడీలు పోషక పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, మణెమ్మ, పద్మ, అలివేలు మంగ, సునీత, ఆయా సంతోషం, గ్రామ కార్యదర్శి అవినాష్, పల్లె డాక్టర్ లావణ్య, హెల్త్ సూపర్వైజర్ శ్యాంసుందర్, ఏఎన్ఎం జీవమ్మ, ఆశాలు దిలీప్, సైదమ్మ, రోశమ్మ, మరియు తల్లులు గర్భిణీలు, బాలింతలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఓబి పై లైటింగ్ కోసం ఎంపీ ఆర్ ఆర్ ఆర్ కి వినతి

**- ఖమ్మం యంపి రామసహాయం రఘురామిరెడ్డి కి బోనకల్ మండల ప్రజలు విన్నపం**
**- ఆర్ ఓ వి పై లైటింగ్ ఏర్పాటు చేయండి**
**- మండల ప్రజల తరపున, విన్నతి అందించిన ఉమ్మినేని కృష్ణ**



బోనకల్, ఏప్రిల్ 9. నిజం చెపుతాం:మండల కేంద్రంతో సుమారు 15 సంవత్సరాల క్రితం రైల్వే రైన్ పై ఆర్ ఓ బి ను నిర్మించడం జరిగింది. అట్టి. ఓవర్ బ్రిడ్జి పై లైటింగ్ ఏర్పాటు చేయక పోవడంతో పలు మార్లు ప్రమాదాలకు గురై పువలు గాయపడ్డారు. కొంతమంది మరహించడం కూడా జరిగింది. కావున తమరి సిఫారసు ద్వారా సంబంధిత శాఖ ఆదేశాలు ఇచ్చి ఓవర్ బ్రిడ్జి పై లైటింగ్ ఏర్పాటు చేయిస్తారని ఆశిస్తున్నాము, అని మండల ప్రజల తరఫున ఉమ్మినేని కృష్ణ ఎంపీ రామ సహాయంకి వినతి పత్రం అందజేశారు

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి



**- సిపిఐ డిమాండ్**

గరిడేపల్లి ఏప్రిల్ 9 (నిజం చెపుతాం)కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజు కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలకు నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేసి, అనంతరం మండల తైసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి, అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం లో అధికారం లో వున్న బిజెపి ప్రభుత్వం, పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజల పైన మోపిందని ఆయన అన్నారు. భారతదేశం వెలిగిపోతుంది పేదరికం లేని దేశంగా మారుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన సందర్భంగా మాట్లాడిన మాటలు అన్నీ నీటి బుడగల లాగా అయ్యాయని ఆయన అన్నారు. పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచి పేదవారి నడ్డి విరచడమేనా మీరు చెప్పే మాటలు చేసే విధానాలు ఇవే అని ఆయన అన్నారు. నిత్యావసర ధరలు పెరిగి ప్రజలుఆర్థికంగా సతమతమవుతున్నటువంటిఈ పరిస్థితులలో వంటగ్యాసు ధర పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి ప్రజలను ఇంకొంచెం అణిచివేతకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడులకు కార్పొరేట్ శక్తులకు బడా బూర్జువా బడా భూస్వామ్య వ్యవస్థకు తలవంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను అణచివేతకు గురి చేస్తుందని ఆయన అన్నారు కార్మిక వర్గం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పట్టించుకోకుండా, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి,ప్రజల పై మరింత ఆర్థిక భారాన్ని మోపుతూ వున్నారని అన్నారు. పెంచిన వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, షైక్ నబిసాహెబ్, ఈద చిన్న భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై పోరాడిన ఎస్ఎఫ్ఐ నాయకులపై అక్రమ కేసులు కొట్టివేత

**- ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు**



భద్రాచలం ఏప్రిల్ 9 ( నిజం చెపుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న క్రమంలో ప్రభుత్వం బనాయించిన కేసు తొమ్మిది సంవత్సరాల తర్వాత నేడు కొట్టివేసి ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని నిర్దోషులుగా గుర్తించిందని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు.ఏజెన్సీ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని 2016 సంవత్సరంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంఘర్షణ సైకిల్ యాత్ర చేపట్టి పదిహేను రోజులపాటు పద్దెనిమిది మండలాలు పద్నాలుగు వందల కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేసి హాస్టల్ విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేశామని యాత్ర ముగింపు సందర్భంగా ఏజెన్సీ పరిధిలో ఉన్న హాస్టల్ విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఐటిడిఏ అధికారులు ఏజెన్సీ విద్యాశాఖ అధికారులను ఎస్ఎఫ్ఐ నాయకత్వం కలిసి సమస్యలు వివరించే ప్రయత్నం చేయగా ఆనాటి ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించిందని ఆయన తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు, భద్రాచలం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా పని చేసిన కొండ చరణ్ మడకం సతీష్ లను వారం రోజులపాటు జైల్లో ఉంచారని తెలియజేశారు. 2016లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు తాము జైల్లోనే చేసుకున్నామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తొమ్మిది సంవత్సరాల పాటు విచారణ జరిపి ఈరోజు భద్రాచలం కోర్టు కేసు కొట్టి వేసిందని తెలియజేశారు. కేసు కొట్టివేయడానికి సహకరించిన అడ్వకేట్ ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఆనాడు ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర ఫలితంగా ఏజెన్సీ హాస్టల్ విద్యార్థులకు ఆర్వో వాటర్ ప్లాంట్, విద్యార్థులకు వైద్య సదుపాయం అందించడానికి స్థానికంగా ఏఎన్ఎం లను ఏర్పాటు చేశారని, విద్యార్థులకు మెడికల్ చెకప్ కోసం 105 వాహనాన్ని ఏర్పాటు చేశారని నోట్ బుక్స్ యూనిఫామ్ అందించారని ఆయన గుర్తు చేశారు.

# గడ్డిపల్లి సొసైటీ నందు సన్న రకం దాన్యం కొనుగోలు కేంద్రము ప్రారంభం

గరిడేపల్లి ఏప్రిల్ 9 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి సొసైటీ కేంద్రంలో సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. బుధవారం రోజు గరిడేపల్లి మండల తహసీల్దారు బండ కవిత, సొసైటీ చైర్మన్ గంటా సుధాకర్ రెడ్డి ప్రారంభించినారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం వారు నిర్ణయించిన కొనుగోలు కేంద్రం యందు ధాన్యమును అమ్మి ప్రభుత్వం వారు నిర్ణయించిన మద్దతు ధరను పొందగలరని కోరినారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ వీరభద్రయ్య, ఆర్ ఐ ప్రవీణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏఈఓ త్రివేణి, సొసైటీ మాజీ చైర్మన్ రామినేని వెంకటేశ్వర్లు, మరియు సొసైటీ డైరెక్టర్స్, దొంగరి భద్రయ్య, సంఘ సెక్రటరీ బచ్చు



సైదయ్య, రైతులు ఆరెపూరి వెంకటేశ్వర్లు, చిలక బత్తిని చంద్రయ్య, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు మారిన ప్రజల బతుకులు మారలే...

**- సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు**
**- స్థానిక సమస్యలపై సిపిఎం ఇంటింటి సర్వే**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు...**



భద్రాచలం ఏప్రిల్ 9 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పరిపాలించే పాలకులు మారిన ప్రజల బ్రతుకుల్లో మార్పు రాలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా భద్రాచలం పట్టణం 20వ వార్డు ఎమ్మెల్యే కాలనీలో జరిగిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఆయన ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది ఏండ్లు పాలించిన టీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ప్రజల బ్రతుకుల్లో మార్పు రాలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కొత్త పింఛన్లు మంజూరు కాలేదని ఇంటింటి సర్వే సందర్భంగా ప్రజలు సర్వే బృందం దృష్టికి తీసుకువచ్చారన్నారు . ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని, గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేసిందని అదే బాటలో ఈ ప్రభుత్వం నడుస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని,అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో,కాలనీలలో రోడ్లు, డ్రైన్లు, కరెంటు, తాగునీరు, కరెంట్ స్తంభాలు,మొదలగు మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో వచ్చిన సమస్యలపై ప్రజలను కదిలించి ఆందోళన,పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి డి కనక శ్రీ శాఖ కార్యదర్శులు కాకా రమణ, జె నాగలక్ష్మి సభ్యులు మంగమ్మ,చుక్కమ్మ, చోటిమా రాధ,హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

# అర్యోవంతమైన ఆహారాన్ని తీసుకోవాలి

**- ఐ సి డి ఎస్ సూపవైజర్ రేవతి**


గరిడేపల్లి ఏప్రిల్ 9 (నిజం చెపుతాం)గర్భిణీ శ్రీలు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలని తీసుకోవాలని ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ రేవతి అన్నారు. బుధవారం రోజు మండల పరిధిలోని రాయిని గూడెం గ్రామం లోని అంగన్వాడీ 2 లో 15 రోజుల పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా ఆమె పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ లకు మొదటి 1000 రోజులు చాలా ముఖ్యం అని గుడ్లు, ఆకు కూరలు ఇలా బలమైన ఆహారం తీసుకున్నపుడే పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉండటమే గాక తల్లి కూడా క్షేమంగా ఉంటారని సూచించారు. అంతే కాకుండా గర్భవంతులకు బాలింతలకు బరువు ఎత్తులు నమోదు చేసినట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీ లకు అంగన్వాడీ కేంద్రం లో ఆరోగ్యం సూత్రాలతో పాటు పౌష్టిక ఆహారం అందించబడుతుందని



వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగమణి, చంద్ర కళ తో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పలువురు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డి ఎల్ పి ఓ

గరిడేపల్లి ఏప్రిల్ 9 (నిజం చెపుతాం)మండల కేంద్రమైన గరిడేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని బుధవారం డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయం దగ్గరలో సర్వే నెంబర్ 716 లోని భూమిని ఆయన పరిశీలించారు. ప్రకృతి వనం, సగ్రిగేషన్ షెడ్, గ్రామపంచాయతీ నర్సరీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరయ్య, పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరావు, సైదా, ఫీల్డ్ ఆఫీసర్ మేకపోతుల సరిత



రావుల వెంకన్న, నర్సిరెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండాపురం గనిని సందర్శించిన డైరెక్టర్ (ప్లానింగ్- ప్రాజెక్ట్) కే. వెంకటేశ్వర్లు

**- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ప్లానింగ్ %&% ప్రాజెక్ట్) కే వెంకటేశ్వర్లు తమ అధికారిక పర్యటనలో భాగంగా మణుగూరు ఏరియాకు విచ్చేసి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మరియు జీఎం(సేఫ్టీ) తివారీ తో కలసి కొండాపురం గని యందు కంటిన్యూయస్ మైనర్ యంత్రం ద్వారా జరుగు బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను సంబందిత అధికారులు మరియు కాంట్రాక్ట్ యాజమాన్యం వారితో చర్చించడం జరిగింది. అనంతరం డైరెక్టర్ (ప్లానింగ్ %&% ప్రాజెక్ట్) కే వెంకటేశ్వర్లు కేపియూజి అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ.... కేపియూజి గని వద్ద గల బంకర్ ను మరియు మ్యాన్ రైడింగ్ సిస్టమ్ ద్వారా కొండాపురం గనిలోకి సందర్శించి మైన్ జియోలాజికల్ కండిషన్స్, సేఫ్టీ, తదితర అంశాల పై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. మణుగూరు ఏరియాలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు వెంటనే రూపొందించుకోవాలి. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తి స్థాయిలో రక్షణ పాటిస్తూ 2024–25 వార్షిక లక్ష్యమైన 115 లక్షల టన్నుల నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేస్తూ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు మరియు ఓబి లక్ష్యాలను సమిష్టికృషితో సాధించాలి అందుకు గాను పని గంటలు పెంచుకొని, మ్యాన్ పవర్, యంత్రాల శక్తిని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ఏరియా నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్ కు ఇతర పరిశ్రమల వినియోగదారులకు నిరాటంకంగా నాణ్యమైన బొగ్గు సరఫరా జరిగేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(సివిల్) డి వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి – కొండాపురం పి వీరభద్ర రావు ఎస్ఓ టు జిఎం డి. శ్యామ్ సుందర్ ఏరియా ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్ డిజిఎం(ఐఈ) కే వెంకట్ రావు ఏరియా రక్షణ అధికారి వెంకటరామారావు మేనేజర్ కేపియూజి పి. నరసింహా రావు మేనేజర్ ఓసిపి–2 సురేశ్, ఎస్ఎంఎస్ ప్లాంట్ బాధ్యులు సివి రెడ్డి సర్వే అధికారులు, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరి వై.రాంగోపాల్ సీఎంఓ ఏఐ ప్రతినిధి కృష్ణ మూర్తి ఏరియా సెక్యూరిటీ అధికారి కట్ల శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుట్టడం ఆ ఇంటికి అదృష్టం

బోనకల్, ఏప్రిల్ 9 నిజం చెపుతా%శీ%: ఆడపిల్ల పుట్టడం ఈ ఇంటిల్లిపాది పండగ చేసుకోవాలని, అదృష్టం ఉన్న వాళ్లకు మాత్రమే ఆడపిల్లలు పుడతారని మండల తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అన్నారు. ఆడపిల్లలు జన్మిం చిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపారు,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 'మా పాప – మా ఇంటి మణిదీపం'కార్యక్రమాన్ని రూపొం దించి ప్రారంభించగా అందులో మండల పరిధిలోని బోనకల్ గ్రామంలో భూక్య శిరీష బాలకృష్ణ దంపతులు ఆడపిల్లకు జన్మనివ్వడం బుధవారం మండల వైద్యాధికారి వి స్రవంతి ఆధ్వర్యంలో ఎం పీడీఓ ఆర్ రమాదేవి,తాహాసిల్దార్ పున్నం చందర్ ఆర్‌ఎ మైథిలి , ఎంఈఓ దామల పుల్లయ్య చేతుల మీదగా భుఖ్య శిరీష బాలకృష్ణ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్ బాక్స్, పండ్లు, ప్రశంసాపత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం పాప చదువు, సంరక్షణ గురించి వారికి తెలియజేశారు



# ఎక్స్ లెంట్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

పినపాక నిజం చెపుతాం ప్రతినిధి ఏప్రిల్.9అశ్వాపురం మండలంలోని అశ్వాపురంలోని ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ఎం డి యూసఫ్ మాట్లాడుతూ పిల్లలు చదువుల పట్ల శ్రద్ధ, నిబంధన కలిగి ఉండాలని భవిష్యత్తులో ఉన్న స్థాయికి చేరుకోవాలని సూచించారు అనంతరం డైరెక్టర్ ఎం డి యాకూబ్ షరీఫ్ మాట్లాడుతూ పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలతో ఉండే సమాజంలో మంచి పేరు సాధించుకోవాలని తెలిపారు ప్రతి తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆశపడతారని వారి ఆశలు సఫలం చేయడానికి కృషి చేయాలని సూచించారు కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పిల్లలకు గ్రాడ్యుయేషన్ పట్టాలు ఇచ్చి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లెనిన్ విజయకుమార్ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాల్లువిద్యార్థినీ విద్యార్థులు




# బిఆర్ఎస్ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదిన వేడుకలు

## - మాజీ ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగకాంతారావు జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళ సోదరీమణులు హాజరై ప్రతి ఒక్కరూ పేరుపేరునా రేగా కాంతారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో సత్కరిస్తూ బొకేలతో శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ ఆఫీసులో కోలాహలంగా నాయకులు కార్యకర్తలు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు అదేవిధంగా జన్మదిన సందర్భంగా వంద పడక ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు అందజేశారు రోగులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో మణుగూరు సొసైటీ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్ నూకారపు రమేష్ ముత్యం బాబు వట్టం రాంబాబు అడప అప్పారావు యాదగిరి గౌడ్ ఆవుల నర్సింహారావు ముద్దంగుల కృష్ణ అక్కి నరసింహారావు జావీద్ పాషా ముని కోటి మహేష్ రాహుల్ గౌడ్ పాకాల రమాదేవి మండల పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు, మాయా మహిళా నాయకులు యువజన నాయకులు భూసేట్టి రవి సృజన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు యూనిఫాం సకాలంలో పూర్తి చేసి అందించాలి టి.రమ

భద్రాచలం ఏప్రిల్ 9 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మండల విద్యాశాఖ అధికారి భద్రాచలంలోని మండల వనరుల కేంద్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన యూనిఫామ్ క్లాత్ ను,ఎస్. హెచ్ జి. గ్రప్,సభ్యులకుప్రధానోపాధ్యాయులుయూనిఫామ్ కుట్టుటకు అందజేసినారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఎస్. హెచ్. జి. గ్రూప్ సభ్యులు ప్రతి పాఠశాలకు వెళ్లి ప్రతి విద్యార్థి యొక్క కొలతలు తీసుకుని వాటిని ఒక రికార్డు నమోదు చేసుకున్న తరువాత మాత్రమే యూనిఫామ్ కుట్టడం మొదలు పెట్టాలని సూచించారు. యూనిఫామ్ సకాలంలో పూర్తిచేసి ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో 6,7 తరగతుల బాలురకు ప్యాంట్లు కుట్టాలని అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి కనుక వీటిని అమలు పరచాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎల్.కె.పి.ఏ,పీ ఓ,జూపల్లి జగదీష్ మాట్లాడుతూ మండల కమిటీ సభ్యులు పనిని తనిఖీ చేస్తారని పాఠశాలల వారీగా యూనిఫామ్ తయారుచేసి సమాచారాన్ని రికార్డు నందు భద్రపరచుకొనవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్ట్రాంగ్ టీచర్ టి.రామకృష్ణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సి.ఆర్.పి లు,మండల వనరుల కేంద్ర సిబ్బంది, ఐకెపి సిబ్బంది,ఎస్. హెచ్ జి.సభ్యులు దాసు, సునీత మరియు ఇతరులు పాల్గొన్నారు.



# హఫీజ్ పేటలో వారం రోజులుగా ప్రతి రాత్రి విద్యుత్ కోత

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ హఫీజ్ పెట్ బుధవారం 9( నిజం చెపుతా%శీ%న్యూస్ )కొండాపూర్ డివిజన్లోని హాఫిజ్ పెట్టలో గత కొన్ని రాత్రులుగా విద్యుత్ కోతలు నిరంతరంగా జరుగుతూనే ఉన్నాయి దీనికి తోడు దోమల బెడద కోవడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సహాయం కోసం అందించిన టోల్ ఫ్రీ నెంబర్ 1912 ఫోన్ చేస్తే వారు కంప్లైంట్ తీసుకున్న తర్వాత ఏరియా కు సంబంధించిన విద్యుత్ అధికారుల


ఫోన్ నెంబర్లు మెసేజ్ ద్వారా పంపించడం జరిగింది ఆ నెంబర్ కు ఎన్నిసార్లుఫోన్ చేసి న ఎలాంటి స్పందన ఉ ఒడడం లేదని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

అసలు విద్యుత్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు అడుగుతున్నారు ఈ వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉ ఒడటం వల్ల రాత్రి వేళ కూడా బాగా ఉబ్బరిస్తుంది ఆ సమయంలో పెద్దవారే కాకుండా చిన్నపిల్లలు సైతం నిద్రపోలేకపోతున్నారు

ఒకవేళ పిల్లలు నిద్రపోయినా

ఈ విద్యుత్ కోతల వల్ల నిద్రలో నుంచి లేచి కూర్చుంటున్నారు

ఇంతగా ప్రజలను ఇబ్బంది పెట్టడం



విద్యుత్ అధికారులకు ఇది న్యాయమా అని ప్రజలు అడుగుతున్నారు తక్షణమే దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మునుముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని హఫీజ్ పేట ప్రజలు విన్నవిస్తున్నారు

# మధిర మోటమర్రి రైల్వే స్టేషన్ల మధ్య రైలు కిందపడి వ్యక్తి మృతి

బోనకల్, ఏప్రిల్ 9. నిజం చెపుతాం:బోనకల్ మండలంలో బుధవారం ఉదయం 6:30 గంటలకు ముందు మోటమర్రి మధిర రైల్వే స్టేషన్ల మధ్యన %ఖఎ.చీశీ%. 528/22-24 దిగువకు వెళ్తున్న ఏదో గుర్తు తెలియని రైలుబండి కిందపడి బోనకల్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన షేక్ నాగూర్ భాష %వా/శీ% యాకూబ్, వయస్సు 31 సంవత్సరాలు గల వ్యక్తి తనకున్న వ్యక్తిగత సమస్యలు కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు. నిర్ధారింపడం జరిగింది, ఈ కేసును మధిర ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేశారు. మృతుడి శవాన్ని రైలు పట్టాల నుండి పోస్టుమార్టం నిమిత్తంప్రభుత్వ ఆసుపత్రి కి ఆర్కే ఫౌండేషన్ డాక్టర్ దోర్నాల రామకృష్ణ ఫౌండేషన్ లో తరలించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు



# అంబర్ పేట్ డివిజన్ హైమద్ నగర్ పాదయాత్ర నిర్వహించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్పేట్: ఏప్రిల్09( నిజం చెపుతాం )ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు కార్పొరేటర్ తో కలిసి అంబర్పేట్ డివిజన్ హైహ్మద్ నగర్ లో పాదయాత్ర నిర్వహించి బస్తీ లో ఉన్నటువంటి సమస్యలపై సంబంధిత అధికారులతో కలిసి స్థానికంగా ఉన్నటువంటి కలుషిత మంచినీటి సమస్య, డ్రైనేజి సమస్య వీధి దీపాల సమస్యని పరిశీలించి సంబంధిత అధికారులతో సిబ్బందితో మాట్లాడి వెంటనే కలుషిత మంచినీటి సమస్యని పరిష్కరించాలని, నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కి కావలసినటువంటి ఏర్పాట్లు చేయవలసిందిగా తెలియజేస్తూ, అలాగే వెలగని వీధిదీపాల స్థానంలో నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారుఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు ఏఈ ప్రదీప్, విద్యుత్ ఏఈ సౌమ్య,వర్క్ ఇన్స్పెక్టర్ లు దుర్గ,రమేష్ సిబ్బంది రాజేష్,సతీష్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు స్థానిక బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# న్యూ పటేల్ నగర్ లో పర్యటించిన లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట్: ఏప్రిల్09( నిజం చెపుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి స్థానికంగా కచ్చ మోరి నాలా ప్రహరి గోడ పడిపోవడంతో సంబంధిత అధికారికి పిలిపించి వెంటనే కచ్చామోరీనాలలో ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలని వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు సంబంధిత అధికారి వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ ముదిరాజ్,ధరం,మోహన్ తదితరులు పాల్గొన్నారు



# వాటర్ షెడ్ యాత్ర మొబైల్ వాహనన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్





## -. సంప్రదాయం బద్దంగా స్వాగతం పలికిన గ్రామస్తులు
## .మొక్కలు నాటి చెక్ డ్యాం నిర్మాణం కొరకు భూమి పూజ చేసిన కలెక్టర్ రాజర్షి షా

తలమడుగు ఏప్రిల్ 09( నిజం చెపుతాం ): తలమడుగు మండలం ఝరి గ్రామం లో బుధవారం ప్రధానమంత్రి కృషి సించాయి యోజన 2.0 వాటర్ షెడ్ పథకం లో భాగంగా వాటర్ షెడ్ యాత్ర మొబైల్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు ముందుగా ఝరి గ్రామానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు సంప్రదాయ వాయిద్యాల తో స్వాగతం పలికారు.గ్రామం లో గల శివాలయం లో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు నాటారు అనంతరం చెక్ డ్యామ్ నిర్మాణం కొరకు భూమి పూజ చేసి మహిళా సంఘాల ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి వాటి గురించి అడిగి సభ్యుల నుండి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం వాటర్ షెడ్ కార్యక్రమం లో పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వాటర్ షెడ్ యాత్ర ను తలమడుగు మండలం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందనీ మండలం లోని పల్సికే డొర్లి ఉమ్రి కొత్తూర్ కప్పర దేవి ఝరి గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు భూగర్భ జలాలు అడుగంటి పోకుండా వాన నీటిని సంరక్షించి భూగర్భజలాలను పెంచడమే వాటర్ షెడ్ యాత్ర పథకం ముఖ్య ఉద్దేశమని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని అన్నారు. వాతావరణ సమతుల్యత నీటి సంరక్షణ మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత సాధించవచ్చన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. నీటి సంరక్షణ ప్రాథమిక భూసారం పెంపొందించి వ్యవసాయాన్ని మెరుగు పరిచే లక్ష్యంగా వాటర్ షెడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లడం ఎంతో అవసరమన్నారు. మహిళాలు తప్పనిసరి సంఘాలలో చేరాలని లేనివారు తప్పకుండా గ్రూప్ లో చేరి లబ్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రవీందర్ తహసిల్దార్ రాజ్ మోహన్, ఎంపిడిఓ శేకర్ సమైఖ్య అధ్యక్షురాలు ప్రమీల ఏపీఎం శేఖర్ గ్రామ పటేల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రం ప్రారంభం...

తలమడుగు ఏప్రిల్ 09(నిజం చెపుతాం ): తలమడుగు మండల కేంద్రం లో తలమడుగు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో లో చలివేంద్రాన్ని బుధవారం ఎంపీడీఓ శేకర్ ప్రారంభించడం జరిగింది. ఎంపీడీఓ శేఖర్ మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉ ఒడడం వల్ల మండల కేంద్రానికి వచ్చే వారికీ దాహం తీర్చడానికి ఈ చలివెంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మండల కేంద్రానికి వచ్చే వారు ఎండ తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సెక్రటరీ గజానాన్ మాట్లాడుతు ప్రజల దాహర్తి నీ తీర్చేందుకు గ్రామ పంచాయతీ తరపున ఈరోజు చలివేంద్రం మొదలు పెట్టడం జరిగిందని దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలి కోరారు..



# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులలో నిర్లక్ష్యం చేయొద్దన్న బిజెపి నాయకులు

**- కారిడార్ పనుల జాప్యంతో ప్రజలకు రోడ్డుపై భద్రత లేదన్న నాయకులు**

**- త్వరలో పూర్తి చేసి ప్రజలకు రోడ్డు ను అందుబాటులో తెస్తామన్న ప్రభుత్వం ?**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 9 ( తనిజం చెపుతాం )ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు జాప్యంపై సంబంధిత అధికారులను హెచ్చరించిన ఈటల రాజేందర్ ( పనులు వేగవంతం చెయ్యని పక్షంలో దీక్షకు దిగుతాను అన్న ఈటల ) ఉప్పల్ డివిజన్లోని ప్రధాన సమస్య ఎలివేటెడ్ కారిడార్ విషయంలో బుధవారం ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సమస్యపై వెంటనే స్పందించిన ఈటల రాజేందర్ సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది కారిడార్ సంబంధించి పనులు ప్రారంభం కానీ పక్షంలో దీక్ష చేపడతానని అధికారులని హెచ్చరించడం జరిగింది వెంటనే కింద ఉన్న రోడ్లు అయినా వెడల్పు చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్



ధర్మారెడ్డి బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు బలవంత చారి తీగ విఠల్ రావు ముదిరాజ్ , శ్రీధర్ గుప్తా షామీర్పేట్ హనుమంత్ రెడ్డి ఆదిలక్ష్మి ఈగల లక్ష్మణ్ శ్రవణ్ కుమార్ గౌడ్ దువ్వాళ రమేష్ ఎల్లగౌని శ్రీనివాస్ గౌడ అంజి రెడ్డి అడెపు రమేష్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నరసింహారెడ్డి,మద్దెల పద్మ, నామ అనిత,శారద,మైత్రి స్వామి గౌడ్ సతీష్ గౌడ్ భాగ్యరాజ్ రాహుల్ వెంకట్ వినయ్ నిశాంత్ శుభం రాజ్ లక్ష్మణరావు అనిల్ విజయ్ అభినయ్ రవికాంత్ శశిధర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్పీ నీ కలసిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



తలమడుగు ఏప్రిల్ 09(నిజం చెపుతాం ): ఇటీవల జిల్లా కు విచ్చేసిన నూతన ఎస్పీ అఖిల్ మహజన్ ను బుధవారం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా తో సత్కరించారు ఇందులో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ తలమడుగు మండల అధ్యక్షులు అగ్గిమల్ల నవీన్ సీనియర్ నాయకులు గంగన్న రామ్ చందర్ పాల్గొన్నారు

# మహాదేవుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 09 (నిజం చెపుతాం) నాగల్ గిద్ద మండలం ఇరక్ పల్లి గ్రామంలో మహాదేవుని ఆలయానికి వెళ్లి మహాదేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి, గౌతమ్ సిద్దు, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

# పీర్జాదిగూడ%-%కచవని సింగారం రోడ్డుపై అభివృద్ధి పనులను పరిశీలించిన తుంగతుర్తి రవి

**- కాంట్రాక్టర్లకు సూచనలు, పనులలో జాప్యం, నాణ్యత ను దృష్టిలో పెట్టుకొని పని చేయాలి,**

**- పనులు జరుగుతున్నప్పుడు ప్రజలకు అసౌకర్యంగా ఉండడానికి వీల్లేదు,**

**- పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయండి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 9 ( నిజం చెపుతాం )పీర్జాదిగూడ నుండి కచవని సింగారం వరకు నిర్మాణంలో ఉన్న ప్రధాన రహదారిపై జరుగుతున్న అభివృద్ధి పనులను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్లతో సమావేశమై, ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచనలు చేశారు.



ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తవడమే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే మార్గమని రవి పేర్కొన్నారు. అంతేకాక, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలనీ, పనుల తీరుపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలనీ సూచించారు.

# సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరాముని పట్టాభిషేకం



**- ముఖ్యఅతిథి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 9 ( నిజం చెపుతాం )బుధవారం ఉప్పల్ లోని సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ రామా చంద్ర మూర్తి పట్టాభిషేక మహోత్సవం ఉదయము 10:30 గంటలకు ఘనంగా జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ%శీ% ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొనడం జరిగినది.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 09 (నిజం చెపుతాం) కంగ్టి మండలం ఎడ్లరేగడి తండాకు చెందిన హుషార్ సింగ్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13,500 రూపాయల చెక్కును బుధవారం లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల జడ్పిటిసి ఆంజనేయులు సెట్, మాజీ సర్పంచ్ బలరాం,మాజీ ఎంపీటీసీ అంబాజీరావు, సంజు పటేల్, ఉత్తంరావు, బాబురావు, మున్నా తదితరులు ఉన్నారు.

# ఔషపూర్ గ్రామంలో వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రన్ని ప్రారంభించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 9 ( నిజం చెపుతాం ) సమాజంలో నిస్సహాయులకు అండగా ఏడాది పొడవునా వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము..గ్రామంలో యువత వృద్ధులు మొదలుకొని నిరుపేదల వరకు వారి అవసరాలను తీరుస్తూ నిరంతరం సహాయ సహకారాలు అందిస్తూ వారి జీవితాల్లో తోడుగా ఉండడం మా అదృష్టంగా భావిస్తాం.ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.వేసవి కాలంలో మనిషి శరీరంలోని నీరు తొందరగా హరించుకుపోవడం వల్ల వారు అలసటకు గురవడం,శరీరంలోని నీటి సాంద్రత తగ్గడం వల్ల ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుంది, అందుకు పరిష్కారంగా నీటిని ఎక్కువ మోతాదులో తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో ఔషాపూర్ మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి ముచ్చంద రెడ్డి,నాయకులు లక్ష్మారెడ్డి,వెంకట్ రెడ్డి, రాజశేఖర్, పెద్దోళ్ల సాయిలు, చిలకమర్రి మహేష్,లక్ష్మణ్ యాదవ్,కంచర్ల వెంకట్ రెడ్డి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 9 ( నిజం చెపుతాం ) బుధవారం రామంతాపూర్ లోని టీవీ స్టూడియో మెయిన్ రోడ్ రహదారిపై ఐవిఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, రామంతాపూర్ బిజెపి 9%ష్ట్ర% డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ వి ఎఫ్ మెంబర్స్ మేడ్చల్ జిల్లా ఐ.వి.ఎఫ్ అధ్యక్షుడు సంబు పాండయ్య గుప్తా, కొత్తపల్లి రమేష్ గుప్తా ఊరే నాగేష్ గుప్తా, భువనగిరి శ్రవణ్, రామంతాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భువనగిరి శ్రీనివాస్ గుప్తా, విశ్వనాథ్ మంజునాథ్ గుప్తా, వెంకటేష్ గుప్తా,ఉప్పు మాణిక్యం, ఎర్రం శ్రీనివాస్ గుప్తా,తిరుపతి గుప్తా, ప్రసాద్,పోల వెంకటేష్ గుప్తా, రామంతాపూర్ సీనియర్ సిటిజన్ ముఖ్య సలహాదారుడు పెండ్యాల నారాయణ గుప్తా, బిజెపి



బిజెవైఎం వైస్ ప్రెసిడెంట్ మైసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,సీనియర్ లీడర్ మామిండ్ల సుధాకర్ యాదవ్, గొట్టేటి మల్లేష్ యాదవ్, ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులు, అలాగే సీనియర్ సిటిజన్ మెంబర్స్ , ఐ వి ఎఫ్ మెంబర్స్, మహిళా ఐ వి ఎఫ్ లీడర్స్ కూడా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# నిజామాబాద్ : గ్యాస్ బండను మోస్తూ సిపిఐ నిరసన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 (నిజం చెపుతాం):- ప్రభుత్వం గ్యాస్ పై పెంచిన ధరను వ్యతిరేకిస్తూ గ్యాస్ బండను మోస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కోట్లాది రూపాయలు రుణమాఫీ చేస్తూ పేదలపై భారాలు మోయడం సరికాదన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాకముందు రూ. 400 ఉన్న గ్యాస్ బండ ఇప్పుడు వెయ్యి రూపాయలకు పైగా ధర పెరిగిందన్నారు.



# డిజిటల్ లైబ్రరీని ప్రారంభించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డిజిటల్ లైబ్రరీ విభాగాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఇంటర్నెట్ సేవలతో కూడిన డిజిటల్ లైబ్రరీ కోసం కలెక్టర్ ప్రత్యేకంగా రూ. 5లక్షలు సమకూర్చారు. ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన పది కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీ నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ అధ్యక్షుడు రాజారెడ్డి పాల్గొన్నారు.

# రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలి'...




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09 (నిజం చెపుతాం):- రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం 2లక్షల రుణమాఫీ వెంటనే అమలు పూర్తి చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూమన్న డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలన్నారు. పంటలకు సమగ్ర బీమా పథకాలను వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్యవంతం చేయడానికి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 09 (నిజం చెపుతాం)"బిజెపి మత రాజకీయాలను అడ్డుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం " రాజ్యాంగ పరిరక్షణ కోఆర్డినేటర్ %ి%. ధనలక్ష్మి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మత రాజకీయాలు లో అడ్డుకోవడానికి మారుమూల గ్రామాల నుండి ప్రజలను చైతన్యవంతం చేయడానికి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను చేపడుతున్నట్లు నారాయణఖేడ్ జహీరాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ జూలూరి ధనలక్ష్మి తెలిపారు బుధవారం నాడు



నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం బిబిపేట్ ఫతేపూర్ గ్రామాల్లో పాదయాత్రనుదేశించి ఆమె మాట్లాడారు. భారతదేశ భిన్నత్వంలో ఏకత్వంగా కాపాడడానికి రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపరంగా ఉంటూ అందరికీ సమాన హక్కులు కల్పించాలని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు బూరులో పోచయ్య మాజీ ఎంపీపీ మల్లేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండు విటల్ బండారి సాయిలు గుండు సురేష్ జి దేవదాస్ మల్లొడ్డి తుకారాం దేవ్ రెడ్డి సంతోష్ రెడ్డి, కృష్ణ గౌడ్ సాయి గుండా రమేష్ రాధాకృష్ణ రఘుపతి రెడ్డి లింగారెడ్డిలు శంకర్ అలిగే సాయిలు సత్య గౌడ్ పోచయ్య హుస్సేన్ నారాయణ, లతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన రాష్ట్ర కోఆర్డినేటర్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర కోఆర్డినేటర్ జె. ధనలక్ష్మి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం బీబీపేట్ ఫతేపూర్ గ్రామ ప్రధాన కోడలు రాజ్యాంగ పీఠికలో గల ప్రతిజ్ఞ చేయించారు